A

PROJECT REPORT ON

# THE KINGS OF JUDAH IN THE BIBLE

Submitted In Partial Fulfillment of the Requirement for the

Award of the

MASTER OF DIVINITY

IN

MINISTRY

BY


BEZAWADA MAHIMA KUMARI

(Register No: KBIIMD19404)


TO


KARUNYA BIBLE INSTITUTE INTERNATIONAL

(Affiliated with IICM, USA/INDIA )

GUDIVADA, KRISHNA DISTRICT, ANDHRA PRADESH


2018 - 2020

# INDEX

## ( విషయ సూచిక )

**(1).The names of the kings of Judah in the Bible.**( బైబిల్ నందు యూదా రాజుల పేర్లు)

**(2).It is God's intention in referring to the biography of God in reference to their biography.** ( వీరి జీవిత వివరణ ప్రస్తావించుటలో దేవుని ఉద్దేశ్యం)

**(3).Things extracted from things perceived from their lives.**

( వీరి జీవితాల నుండి గ్రహించిన విషయములు)

**(4).Things to teach others from their lives.**

( వీరి జీవితాల నుండి ఇతరులకు బోధించే విషయములు)

**(5).The good and bad things in their lives.**

( వీరి జీవితాలలోని మంచి మరియు చెడు విషయములు)

**(6).Things that affected them.**

( వీరిని ప్రభావితం చేసిన విషయములు)

**(7).The person who influenced me.**

( నన్ను ప్రభావితం చేసిన వ్యక్తి)

**(8).Someone who can compare my life.**

( నా జీవితమును పోల్చుకో గలిగిన వ్యక్తి)

**(9).Lessons Learned Through Bible Study.**

( బైబిల్ స్టడీ ద్వారా నేర్చుకున్న విషయములు)

**(10).The end of understanding.**( అవగాహన ముగింపు)

## ఉపోద్ఘాతం

రాజులను గురించి మనం తెలుసుకునే ముందుగా, వారి చరిత్రను గూర్చి తెలియజేస్తున్న రాజుల మొదటి మరియు రెండవ గ్రంథాలను గూర్చి తెలుసుకొనవలెను. మొదటి మరియు రెండవ రాజుల గ్రంథములు, 1 మరియు 2 వ సమూయేలు గ్రంథాలలోని చరిత్రను కొనసాగిస్తున్నాయి. ఈ నాలుగు గ్రంధాలు ఇశ్రాయేలు మరియు యూదా రాజులలో ప్రత్యేకంగా ఎంపిక చేసిన రాజుల సంపూర్ణ చరిత్రను వివరిస్తున్నాయి. మొదటి మరియు రెండవ రాజుల గ్రంథాలు సొలోమోను కాలం నుండి బబులోను చెరవరకు కాలక్రమానుసారంగా నాలుగు శతాబ్దాల చరిత్రను వివరిస్తున్నాయి. సొలోమోను 40 సంవత్సరాల రాజ్యపరిపాలన మొదలుకొని రాజ్యం చీలి పోయిన తర్వాత సుమారు మొదటి 80 సంవత్సరములు అంటే దాదాపు 120 సంవత్సరాల చరిత్రను మొదటి రాజుల గ్రంథమే వివరిస్తున్నది. హిబ్రూ పాత నిబంధనలో మొదటి మరియు రెండవ రాజుల గ్రంథాలు ఒకే గ్రంథంగా ఉన్నాయి. కాబట్టి ఈ రెండు గ్రంథాల రచయిత ఒక్కరే. గ్రంథకర్త పేరు చెప్పకపోయినా, దేవుని ప్రేరణతో ఇశ్రాయేలు, యూదా రాజుల పరిపాలనను వివరించిన చరిత్రకారుడు అని స్పష్టంగా తెలుస్తుంది.

రాజ్యం ఎందుకు చీలిపోయిందో, ఇశ్రాయేలు రాజ్యం ఎందుకు పతనం అయ్యిందో, దావీదు రాజ్యం మరియు ఎరుషలేము ఎందుకు పతనమయ్యాయో, బబులోను చెరలోనున్న హెబ్రీయులు అర్థం చేసుకునేలా వారి చరిత్రను అందించడానికి మొదటి మరియు రెండవ రాజుల గ్రంథాలను రాశారు. **ఇశ్రాయేలు మరియు యూదా రాజులు గాక జాతి మొత్తం బహిరంగంగా చేసిన విగ్రహారాధన మరియు అవినీతి కార్యాల ఫలితంగా ఆ రాజ్యం చీలి పోయిందని, పతనం అయ్యిందని రచయిత చెబుతున్నాడు.** ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకున్న రచయిత ప్రతి ఒక్క రాజుకు దేవునిలో మరియు ఆయన నిబంధనలో గల నమ్మకాన్ని, అపనమ్మకాన్ని బట్టి వారి విజయాలను మరియు అపజయాలను బేరీజు వేస్తున్నాడు. ఒక రాజు రాజకీయంగా, ఆర్థికంగా ఎలాంటి విజయాన్ని సాధించినా నిబంధనను అనుసరించి కాకపోతే అతడు పరాజయం పొందుతాడనే తీర్పునే పొందుతాడు.

చెరలో నున్నవారు విగ్రహారాధనను శాశ్వతంగా మానివేసి, దేవుని వైపు తిరిగి భావితరాలకు దేవుని ఆజ్ఞలను అనుసరించాలనే ఈ ప్రవచనాత్మక అవగాహన ఇవ్వడం జరిగింది. మొదటి రాజుల గ్రంధాన్ని రెండు ముఖ్య భాగాలుగా విభజించారు.

**1**. మొదటి భాగం, సొలోమోను రాజ్యపరిపాలనను వివరిస్తుంది. సొలోమోను ఏ పరిస్థితులలో రాజయ్యాడో దానిని గూర్చి. రాజ్యాన్ని పరిపాలించడానికి జ్ఞానం దయచేయమని దేవుని అడగడాన్ని ఈ ప్రారంభ అధ్యాయాలు వివరిస్తున్నాయి. తర్వాత ఏడు అధ్యాయాలు సొలోమోను జ్ఞానంలో అభివృద్ధి చెందడం, అభివృద్ధిలోనూ, శాంతి సమాధానాలలోనూ, అధికారం లోనూ, ప్రసిద్ధి చెందడం.ఇశ్రాయేలీయుల స్థితిని కూడా వివరిస్తున్నాయి. ఇదంతా సొలోమోను పరిపాలనలోని మొదటి 20 సంవత్సరాల లోనే జరిగింది. ఈ కాలంలోనే సొలోమోను ఎరుషలేములో దేవాలయాన్ని నిర్మించి దానిని ప్రతిష్టించాడు. 11వ అధ్యాయము సొలోమోను పరిపాలనలో రెండో భాగం లోని 20 సంవత్సరాల పరిపాలన అంటే తన ఇష్టానుసారంగా ప్రవర్తించడం, విగ్రహారాధన పాటించటం, జాతి యొక్క మౌలిక పునాదులను భంగ పరచటంను గూర్చి వివరిస్తున్నది.

**2**. రెండవ భాగంలో, సొలోమోను కుమారుడైన రెహబాము పరిపాలనలో రాజ్యం చీలిపోవడం, ఆ తరువాత విడివిడిగా రాజులైన వారి కాలంలో రెండు రాజ్యాల 80 సంవత్సరాల రాజకీయ మరియు ఆధ్యాత్మిక పతనాన్ని వివరిస్తున్నది.

గ్రంథంలోని ఈ సగభాగంలో దక్షిణ రాజ్యంలో రాజులైన రెహబాము, ఉత్తర రాజ్యంలో యరొబాము, ఆహాబు, దుర్మార్గులైన అతని భార్య యెజెబెలు, ప్రవక్త అయిన ఏలియాలు ప్రముఖ వ్యక్తులు. మొదటి రాజుల గ్రంథంలో నాలుగు ముఖ్యాంశాలు ఉన్నాయి.

*A) ఇశ్రాయేలు మరియు యూదా రాజులకు ప్రవక్తలను దేవుని ప్రతినిధులుగా, దేవుని పక్షంగా మాట్లాడేవారిని గాను చూపుతున్నది.*

*B) రాజుల చరిత్రలో ప్రవచనం మరియు దాని నెరవేర్పు ప్రముఖ పాత్ర వహించాయి.*

*C) ప్రసిద్ధి చెందిన బైబిల్ సంఘటనలు ఇందులో ఉన్నాయి. ఉదాహరణకు సొలోమోను జ్ఞానం మరియు దేవాలయాన్ని ప్రతిష్ఠించడం, ఏలీయా సేవా పరిచర్య మరిముఖ్యంగా కర్మెలు పర్వతం మీద అతడు బయలు దేవత ఆరాధనా విధానం ఎదుర్కోవటం.*

*D) ఇశ్రాయేలు మరియు యూదా రాజులను గూర్చి విస్తారమైన వివరాలు ఉన్నాయి. కొన్నిసార్లు వాటిని సమన్వయం చేయడం కష్టం. అయినా ఇద్దరి పరిపాలనలో ఒకదానితో మరొకటి కలసిపోయే సంభవనీయ తలు, రాజకుమారులు తమ తండ్రులతో కలసి చేసిన పరిపాలనలు, ఒక రాజు పరిపాలన ప్రారంభ కాలాన్ని నిర్ణయించడంలో ఉపయోగించిన విధానాలను బట్టి గుర్తించటం ద్వారా అనేక సమస్యలు సంతృప్తికరంగానే పరిష్కారమయ్యాయి.*

ఏసుక్రీస్తు మాట్లాడుతూ ఇదిగో సొలోమోను కంటే గొప్ప వాడు ఇక్కడ ఉన్నాడు (మత్తయి 12:42) అనడం ద్వారా తన జీవిత ప్రాధాన్యత మరియు తన రాజ్యం సొలోమోను అతని రాజ్య పాలనను, జ్ఞానాన్ని, అధికారాన్ని, ఘనతను, శోభను మించి ఉన్నాయని తన తరం వారికి ప్రకటించాడని క్రొత్తనిబంధన వివరిస్తున్నది. అంతేగాక సొలోమోను కట్టించిన దేవాలయ ప్రతిష్ఠ సమయంలో ఆ దేవాలయంలో నిండిన దేవుని మహిమ తండ్రి యొక్క అద్వితీయ కుమారుడైన యేసులో మానవ జాతితో నివసించడానికి వచ్చింది. యోహాను 1:14.

ఆదికాండంలో ప్రారంభమైన ఇశ్రాయేలు కథ వృత్తాంతం వారి రాజకీయ స్వాతంత్ర్యాన్ని, బబులోనులో వారు అంతమొందించిన దశ వరకు రాజుల గ్రంథాలలో ఉంది. సమూయేలు గ్రంథము నుండి రాజుల గ్రంథాలను వేరు చేయడం, రాజుల గ్రంథాన్ని రెండుగా విభజించడం మూలంలో లేదు. మొత్తం నాలుగు పుస్తకాలు కలిసి ఉన్నాయి.

ఈ పుస్తకాల్లో చివరి ఘట్టం యహోయాకీను రాజు బబులోను చెర నుండి విడుదల గురించినది. కనుక ఈ గ్రంథాలు ఆ కాలం తర్వాతనే రాయబడ్డాయి అని అర్థమవుతుంది. యోషీయా కాలం నాటికి మొదటి గ్రంథం ఉన్నదన్న వాదనను బట్టి ఒకవేళ ప్రారంభ కాలంలోనే ముఖ్య భాగాలు రాసి ఉంటారని తలంచవచ్చు. గ్రంథకర్తలు ఎవరో తెలియదు.

ద్వితీయోపదేశకాండము లోని సిద్ధాంతాలు, సూత్రాలు చరిత్రలో ఏ విధంగా ఆచరణ లోనికి వచ్చాయో ఈ గ్రంథంలో కనిపిస్తుంది. అందువల్ల ద్వితీయోపదేశకాండము గ్రంథకర్త రాజుల గ్రంథాలను కూడా రాశాడని కొందరి అభిప్రాయం. అయితే ద్వితీయోపదేశకాండము లోని సూత్రాలు రాజుల గ్రంథాల్లో ఖచ్చితంగా సరిపోవడం లేదు. రాజుల గ్రంథాల్లోని చరిత్రలో రాజుల పాలన ఒక దాని తర్వాత ఒకటిగా రాశారు.

రాజుల గ్రంథాల్లో యూదా పతనానికి, చెరకు బైబిల్ జవాబు ఉంది. ముఖ్యంగా వీటిని ఇర్మియ, విలాపవాక్యములు గ్రంథాలతో సరిపోల్చి చూడాలి. తన ప్రజల రాజకీయ జీవనంలో దేవుని జోక్యాన్ని చిత్రీకరించటం ఇందులోని ముఖ్య ఉద్దేశం. మానవ స్వకీయ చిత్తానికి మరియు దేవుని చిత్తానికి ఉన్న సమతూకాన్ని ఈ గ్రంథాలు ఎత్తి చూపుతున్నాయి. మానవుల నిర్ణయాలు ఎలా ఉన్నప్పటికీ, దేవుని సంకల్పములు సిద్ధిస్తాయని గుణపాఠాన్ని నేర్పిస్తుంది. దేవుని పట్ల విశ్వాసము మరియు విధేయత కలిగి జీవించమని రాజుల గ్రంథాలు హెచ్చరిస్తున్నాయి.

దేవుడు ఇశ్రాయేలునకు మరియు యూదాకు తీర్పు తీర్చి చెరకు పంపించటం రాజుల మత భ్రష్టత్వం వల్ల సంభవించినది అని ఈ గ్రంథాలు వివరించాయి. దేవుడు దావీదుకు ఇచ్చిన వాగ్దానాన్ని బట్టి భవిష్యత్తును గూర్చిన నిరీక్షణ సూచనలు ఉన్నాయి. దేవాలయం ధ్వంసం అయి పోయినప్పటికీ ప్రార్థన చేయటం కొనసాగింది. ఎందుకంటే దేవుడు ప్రార్థన వింటాడు. ప్రజలు పాపాన్ని విడిచి, నిజంగా వారు చేసిన పాపానికి దుఃఖ పడుతూ పశ్చాత్తాపం చెందితే దేవుడు తన ప్రజలను క్షమిస్తాడు అని సొలొమోను అర్థం చేసుకున్నాడు. నిబంధన మూలంగా ప్రజలపైకి శిక్ష వచ్చినప్పటికీ, వారు పశ్చాత్తాపపడి తమ దేశానికి తిరిగి వస్తారని వాగ్దానం కూడా ఉంది. 1రాజులు 8:22, 23.

వీటి నిర్ణయ కాలం గురించి కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ, చారిత్రకంగా ఇవి చాలా యదార్థమైనవని పండితులు అభిప్రాయపడ్డారు. ఈ మధ్య కాలంలో జరిగిన అనేక త్రవ్వకాలు కూడా రాజుల కాలం గురించి సమాచారాన్ని అందజేస్తున్నాయి.

సొలొమోను రాజ్యపరిపాలన తర్వాత పది ఉత్తర గోత్రాలు (ఇశ్రాయేలు ) రెండు దక్షిణ గోత్రాలు(యూదా, బెన్యామీను లో కొంత భాగం) గా రాజ్యం విభాగింపబడింది. 9వ శతాబ్దంలో ప్రధానంగా దమస్కు రాజ్యం, ఇశ్రాయేలీయుల మధ్య తీవ్రమైన, వినాశనకరమైన పోటీలు, సిరియాతో యుద్ధాలు జరిగాయి. అరమేయ - ఎఫ్రామియా యుద్ధాల అని పిలువబడిన ఇవి రెండవ యరొబాము విజయాలు. ఇశ్రాయేలుకు ఇది స్వర్ణయుగం లాంటి కాలం. అషూరుకు చెందిన మూడవ తుగ్లక్ పిలేసర్ దండయాత్రలలో విపరీతమైన నాశనం జరిగింది. క్రీ.పు. 732లో ఉత్తర రాజ్యం అషూరీయులకు పన్ను చెల్లించే రాజ్యం అయింది.

## 2. యూదా రాజుల జీవితముల వివరణ మరియు దేవుని ఉద్దేశం.

***యూదా రాజు రెహబాము జీవితము మరియు దేవుని ఉద్దేశ్యం.1రాజులు 14:21-22***

*రెహబాము నలువదియొక సంవత్సరముల వాడు అయినప్పుడు ఏల నారంభించెను. 14:22. రెహబాము పరిపాలనలోని యూదా గోత్రం ఇశ్రాయేలు 10 గోత్రాల కంటే కొంచెం మెరుగైన ప్రవర్తన కనబరిచింది. దేవుని నిర్లక్ష్యం చేసి భయంకరమైన పాపం చేశారు. యూదా వారి భ్రష్టత్వం వలన అనేక విధాలైన నీతిమాలిన పాపాలను వారు చేశారు. 14:24-26.*

**** ఎవరైతే వినయం కలిగి పశ్చాతాప మనసు కలిగి ఉంటారో, వారికి ప్రభువైన దేవుడు తన కృపగల వాగ్దానాన్ని ఇస్తున్నాడు. ఆయన మహోన్నతుడు. పరిశుద్ధస్థలములో నివసించేవాడు. అయినప్పటికీ వినయము గలవారి యొద్ద, దీన మనస్సు గల వారి యొద్ద నివసించుటకు ఇష్టపడేవాడు. వారితో నివసిస్తాడు. వారిని ఉజ్జీవింప చేస్తాడు.*

**** పాప దాస్యంలో నలిగిపోతున్న వారికి, జీవితంలో కష్టాల వల్ల నా హృదయం బద్దలైన వారిని చేరదీసే దేవుడు. అలాంటివారికి ఉజ్జీవము, నూతన అభిషేకమును అనుగ్రహిస్తాడు. అయితే అహంకారులను ఎదిరిస్తాడు. గర్వంగల వారిని త్రోసివేస్తాడు.*

**** దేవుని ప్రజలు ఆయనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయడం ఎన్నటికీ మంచిది కాదు. దేవుని కృప వలన పాపపు బంధ కాల నుండి విడుదల పొంది, కపటం లేకుండా దేవుని సంతోష పరచడానికి, ఆయనను మహిమ పరచటానికి ఎవరైతే దృఢసంకల్పంతో ప్రయత్నిస్తారో, వారే దేవుని యెడల ప్రేమ కలిగిన వారు.*

*** దేవుని హృదయ స్వభావాన్ని అనగా ఆయన నీతిని ప్రేమిస్తూ ఆయన రాజ్యమును వెదకటం వలన మనం దేవునికి ఇష్టముగా జీవించగలుగుతాము. దేవుడు మన యజమానియై యున్నాడు కాబట్టి ఆయనను మనం ప్రేమించాలి. మన పూర్ణహృదయముతో ఆయనను ప్రేమించాలి.

*** సంపూర్ణముగా యజమానుని పరిచర్యలో ఉన్నవారే ఆయన ప్రేమకు బానిసలు. వారి దృష్టి అంతయు యజమాని మీదనే ఉంటుంది. యజమానుని గురించిన శ్రద్ధ వారు కలిగి ఉంటారు. వారి చెవులు ఆయన మాట కొరకు కనిపెట్టి శ్రద్ధగా వింటాయి. వారి మనస్సు ఆయనను సేవించుటకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది. వారి చేతులు ఆయన చెప్పిన పనులు చేయడానికి సిద్ధంగా ఉంటాయి. వారి కాళ్లు ఆయన మార్గాలలో పరిగెత్తడానికి చురుకుగా ఉంటాయి. యజమానుని పాదములయొద్ద కూర్చుని ఆయన ముఖమును చూస్తూ, ఆయన స్వరమును విని వారు ఆనందిస్తారు.

*** దేవుని ప్రేమించేవారు ఆయనను ఘన పరుస్తారు. దేవుని పిలుపు మేరకు ఆయన చిత్తము చొప్పున చేయడానికి వారు సిద్ధంగా ఉంటారు. దేవుని ప్రేమించేవారు ఆయన నామమును స్తుతిస్తారు. మన అనుదిన జీవితంలో ఇటువంటి ప్రేమ బాంధవ్యము దేవునితో కలిగి జీవించాలి.

*** ఈ లోక ప్రజలు ఆయన పరిశుద్ధతను వెదకడం లేదు గనుక వారు ఆయనను ప్రేమించలేరు. దేవుని మహిమ సౌందర్యమును వారు చూడలేరు. దేవుని పరిశుద్ధ వాక్యం వారి హృదయంలో లేదు. అట్టివారు ఘనులైనా, సామాన్యులైనా  దేవుని మార్గంలో నుండి తొలగి పోతారు. దేవుడు మానవ మనస్సాక్షిని అద్భుతంగా నిర్మించాడు. ఏ విధంగా అంటే, మోసపూరితంగా జీవించేవారు తమ అంతరంగంలో గాని, బాహ్య జీవితంలో గాని ఎప్పటికీ నిజమైన సమాధానం కలిగి ఉండలేరు. వారు పాపం చేసినంతకాలం వారి జీవితాలు అల్లకల్లోలమైన సముద్రంలాగా, గందరగోళంగా, బురదతో నిండి ఉంటాయి.

***యూదా రాజు అబీయాము జీవితము మరియు దేవుని ఉద్దేశ్యము. 1 రాజులు 15:3***

***చెడ్డ విషయం:*** *అతని హృదయము యదార్థముగా ఉండలేదు. 1రాజులు 15:3. ఈ వాక్యం విగ్రహారాధన అనే పాపంలో ఉన్న వ్యక్తికి చక్కగా సరిపోతుంది. దావీదు ఎప్పుడూ ఇతర దేవతల వైపు తిరగలేదు గనుక అతని హృదయం యదార్థమైనది అని చెప్పబడింది. స్థిరమైన హృదయం కలిగి ఉండడం అంటే కేవలం నైతిక యదార్థత కలిగి ఉండాలని కాదు. దేవునితోను, ఆయన వాక్యముతోను సంబంధము కలిగి, అనుదినము ఆయనను యదార్థంగా సేవించటం ప్రాముఖ్యమైనది. నీతి నిమిత్తం దేవుని వాక్యానుసారంగా జీవించేవారు తాత్కాలికంగా శ్రమలు అనుభవిస్తారు. దేవుని రాజ్య దీవెనలు పొందాలంటే మనం కొన్ని పనులు చేయాలి. వాటిలో యదార్థంగా దేవునియందు హృదయాన్ని కలిగి జీవించటం తప్పనిసరి. పాప మరణముల నుండి తప్పించగల నియమము ఒకటి కలదు. అది యేసుక్రీస్తునందున్న జీవం యొక్క నియమము. ఆ నియమమునకు అప్పగించుకున్న వారికి పాపము యొక్క బానిసత్వం నుండి విడుదల కలుగుతుంది. ఈవిధంగా చేయని వారికి పాప నియమము లోనే నిలిచి ఉండి, నిత్యముగా భయంకరముగా పాప శిక్షను అనుభవించవలసిన పరిస్థితి కలుగుతుంది. పాప పశ్చాత్తాపము క్షమాపణకు ద్వారము తెరచి రక్షణను తెస్తుంది. పశ్చాత్తపడిన ప్రతి పాపి ఆయనను నమ్మి విశ్వసించుట అతనికి నిత్యమైన ధన్యత. విశ్వసించని, విధేయత చూపని, పశ్చాత్తాపపడని ప్రతి పాపి యొక్క సాకులు కొట్టుకుని పోతాయి. పశ్చాత్తాపపడిన ప్రతి వారిని ఆయన నీతిమంతులుగా మారుస్తాడు. పాపము విషయమై దేవుడు చూచి చూడనట్లు ఉంటాడని ఏ ఒక్కరూ తలంచకూడదు. తగిన కాలమందు వారి క్రియలకు దేవుడు ప్రతిఫలం ఇస్తాడు.* ***2 పేతురు 3:9 అందరూ మారుమనసు పొంది రక్షణ పొందాలని దేవుడు కోరుతున్నాడు. ప్రజల పాపాలు, వారి అక్రమం, వేషధారణ మొదలైన అన్ని రకాల దుర్నీతిని విడిచిపెట్టుట కొరకు ప్రవక్తల ద్వారా దేవుడు వారిని హెచ్చరిస్తున్నాడు.***

***యూదా రాజు ఆసా జీవితము మరియు దేవుని ఉద్దేశ్యం. 1రాజులు 15:9***

*ఆసా రాజ్య పరిపాలన దేవునికి నమ్మకమైనదని మరియు అతడు మంచి రాజు అని వ్రాయబడింది. అయినప్పటికీ అతడు తరువాతి సంవత్సరాలలో దేవుని పూర్తిగా అనుసరించలేకపోయాడు. ప్రజలు దైవభక్తి లేని తమ విధానాలను విడిచిపెట్టి కనానీయుల దుర్మార్గపు అలవాట్లనుండి తిరిగేలా ప్రజలను నడిపించడం అతని పరిపాలనలో ప్రాముఖ్యమైన గుర్తింపు పొందింది.*

**** దేవునికి కోపాన్ని కలిగించే అలవాట్లనుండి మరియు ఆయన వాక్యాన్ని విడిచిపెట్టే పద్ధతుల నుండి తిరగడమే నిజమైన ఉజ్జీవం.*

**** క్రొత్త నిబంధన విశ్వాసులు పరలోక తండ్రి చిత్తాన్ని జరిగించినప్పుడు మాత్రమే పరలోకంలో ప్రవేశిస్తారు. అందుకోసం లోక సంబంధమైన పద్ధతులన్నీ విడిచిపెట్టాలి. వాటి వైపు నుండి దేవుని వైపుగా హృదయాన్ని పూర్తిగా తిప్పుకోవాలి. పరలోకంలో విశ్వాసుల స్థానం దేవుని దర్శనం పట్ల వారి వైఖరిని బట్టి మరియు దానిని వారు బోధించి, అనుసరించే జీవితాన్ని బట్టి నిర్ణయించబడుతుంది. దీని విషయంలో మన నమ్మకమే పరలోకంలో మన మహిమను మరియు ఘనతను నిర్ణయిస్తుంది. ధర్మశాస్త్రం నెరవేర్చడానికి మొదలు పెట్టడానికి ముందు క్రీస్తులో విశ్వాసం ఉంచాలి. ఆయనలో విశ్వాసం ద్వారా దేవుడు మనకి తండ్రి అవుతాడు. ఒక తండ్రిగా ఆయనతో మనకు గల సంబంధాన్ని బట్టి విశ్వాసులు ఆయనకు విధేయత చూపాలి.*

**** క్రీస్తులో విశ్వాసం ద్వారా మరియు దేవుని కృప ద్వారా మనలో నివసించే పరిశుద్ధాత్మ వలన విశ్వాసులు ధర్మశాస్త్రాన్ని నెరవేర్చడానికి శక్తిని పొందుతారు. దేవుని వాక్యము విని దాని ప్రకారము జరిగించు వాని ఇల్లు బండమీద కట్టబడి, స్థిరమైన పునాది వేయబడినదిగా ఉంటుంది.*

## 3. యూదా రాజుల జీవితముల నుండి మంచి విషయములు
## మరియు దేవునికి వ్యతిరేకమైన విషయములు

***యూదా రాజు రెహబాము జీవితము. 1రాజులు 14:21-22***

***మంచి విషయాలు:*** *రెహబాము నలువదియొక సంవత్సరముల వాడు అయినప్పుడు ఏల నారంభించెను. 14:22. రెహబాము పరిపాలనలోని యూదా గోత్రం ఇశ్రాయేలు 10 గోత్రాల కంటే కొంచెం మెరుగైన ప్రవర్తన కనబరిచింది.*

***చెడ్డ విషయాలు: (1)*** *దేవుని నిర్లక్ష్యం చేసి భయంకరమైన పాపం చేశారు.* ***(2)*** *యూదా వారి భ్రష్టత్వం వలన అనేక విధాలైన నీతిమాలిన పాపాలను వారు చేశారు. 14:24-26.*

*ఎవరైతే వినయం కలిగి పశ్చాతాప మనసు కలిగి ఉంటారో, వారికి ప్రభువైన దేవుడు తన కృపగల వాగ్దానాన్ని ఇస్తున్నాడు. ఆయన మహోన్నతుడు. పరిశుద్ధస్థలములో నివసించేవాడు. అయినప్పటికీ వినయము గలవారి యొద్ద, దీన మనస్సు గల వారి యొద్ద నివసించుటకు ఇష్టపడేవాడు. వారితో నివసిస్తాడు. వారిని ఉజ్జీవింప చేస్తాడు. పాప దాస్యంలో నలిగిపోతున్న వారికి, జీవితంలో కష్టాల వల్ల నా హృదయం బద్ధలైన వారిని చేరదీసే దేవుడు. అలాంటివారికి ఉజ్జీవము, నూతన అభిషేకమును అనుగ్రహిస్తాడు. అయితే అహంకారులను ఎదిరిస్తాడు. గర్వంగల వారిని త్రోసివేస్తాడు.*

*దేవుని ప్రజలు ఆయనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయడం ఎన్నటికీ మంచిది కాదు. దేవుని కృప వలన పాపపు బంధ కాల నుండి విడుదల పొంది, కపటం లేకుండా దేవుని సంతోష పరచడానికి, ఆయనను మహిమ పరచటానికి ఎవరైతే దృఢసంకల్పంతో ప్రయత్నిస్తారో, వారే దేవుని యెడల ప్రేమ కలిగిన వారు.*

దేవుని హృదయ స్వభావాన్ని అనగా ఆయన నీతిని ప్రేమిస్తూ ఆయన రాజ్యమును వెదకటం వలన మనం దేవునికి ఇష్టముగా జీవించగలుగుతాము. దేవుడు మన యజమానియై యున్నాడు కాబట్టి ఆయనను మనం ప్రేమించాలి. మన పూర్ణహృదయముతో ఆయనను ప్రేమించాలి. సంపూర్ణముగా యజమానుని పరిచర్యలో ఉన్నవారే ఆయన ప్రేమకు బానిసలు. వారి దృష్టి అంతయు యజమాని మీదనే ఉంటుంది. యజమానుని గురించిన శ్రద్ధ వారు కలిగి ఉంటారు. వారి చెవులు ఆయన మాట కొరకు కనిపెట్టి శ్రద్ధగా వింటాయి. వారి మనస్సు ఆయనను సేవించుటకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది. వారి చేతులు ఆయన చెప్పిన పనులు చేయడానికి సిద్ధంగా ఉంటాయి. వారి కాళ్లు ఆయన మార్గాలలో పరిగెత్తడానికి చురుకుగా ఉంటాయి. యజమానుని పాదములయొద్ద కూర్చుని ఆయన ముఖమును చూస్తూ, ఆయన స్వరమును విని వారు ఆనందిస్తారు. దేవుని ప్రేమించేవారు ఆయనను ఘన పరుస్తారు. దేవుని పిలుపు మేరకు ఆయన చిత్తము చొప్పున చేయడానికి వారు సిద్ధంగా ఉంటారు. దేవుని ప్రేమించేవారు ఆయన నామమును స్తుతిస్తారు. మన అనుదిన జీవితంలో ఇటువంటి ప్రేమ బాంధవ్యము దేవునితో కలిగి జీవించాలి. ఈ లోక ప్రజలు ఆయన పరిశుద్ధతను వెదకడం లేదు గనుక వారు ఆయనను ప్రేమించలేరు. దేవుని మహిమ సౌందర్యమును వారు చూడలేరు. దేవుని పరిశుద్ధ వాక్యం వారి హృదయంలో లేదు. అట్టివారు ఘనులైనా, సామాన్యులైనా దేవుని మార్గంలో నుండి తొలగి పోతారు.

***దుష్టులకు నెమ్మది ఉండదని...... యెషయా 57:21.*** దేవుడు మానవ మనస్సాక్షిని అద్భుతంగా నిర్మించాడు. ఏ విధంగా అంటే, మోసపూరితంగా జీవించేవారు తమ అంతరంగంలో గాని, బాహ్యా జీవితంలో గాని ఎప్పటికీ నిజమైన సమాధానం కలిగి ఉండలేరు. వారు పాపం చేసినంతకాలం వారి జీవితాలు అల్లకల్లోలమైన సముద్రంలాగా, గందరగోళంగా, బురదతో నిండి ఉంటాయి.

***యూదా రాజు అబీయాము జీవితము 1 రాజులు 15:3***

***చెడ్డ విషయం:*** *అతని హృదయము యదార్ధముగా ఉండలేదు. 1రాజులు 15:3. ఈ వాక్యం విగ్రహారాధన అనే పాపంలో ఉన్న వ్యక్తికి చక్కగా సరిపోతుంది. దావీదు ఎప్పుడూ ఇతర దేవతల వైపు తిరగలేదు గనుక అతని హృదయం యదార్థమైనది అని చెప్పబడింది. స్థిరమైన హృదయం కలిగి ఉండడం అంటే కేవలం నైతిక యదార్థత కలిగి ఉండాలని కాదు. దేవునితోను, ఆయన వాక్యముతోను సంబంధము కలిగి, అనుదినము ఆయనను యదార్థంగా సేవించటం ప్రాముఖ్యమైనది. నీతి నిమిత్తం దేవుని వాక్యానుసారంగా జీవించేవారు తాత్కాలికంగా శ్రమలు అనుభవిస్తారు. దేవుని రాజ్య దీవెనలు పొందాలంటే మనం కొన్ని పనులు చేయాలి. వాటిలో యదార్ధంగా దేవునియందు హృదయాన్ని కలిగి జీవించటం తప్పనిసరి. పాప మరణముల నుండి తప్పించగల నియమము ఒకటి కలదు. అది యేసుక్రీస్తునందున్న జీవం యొక్క నియమము. ఆ నియమమునకు అప్పగించుకున్న వారికి పాపము యొక్క బానిసత్వం నుండి విడుదల కలుగుతుంది. ఈవిధంగా చేయని వారికి పాప నియమము లోనే నిలిచి ఉండి, నిత్యముగా భయంకరముగా పాప శిక్షను అనుభవించవలసిన పరిస్థితి కలుగుతుంది. పాప పశ్చాత్తాపము క్షమాపణకు ద్వారము తెరచి రక్షణను తెస్తుంది. పశ్చాత్తపడిన ప్రతి పాపి ఆయనను నమ్మి విశ్వసించుట అతనికి నిత్యమైన ధన్యత. విశ్వసించని, విధేయత చూపని, పశ్చాత్తాపపడని ప్రతి పాపి యొక్క సాకులు కొట్టుకుని పోతాయి. పశ్చాత్తాపపడిన ప్రతి వారిని ఆయన నీతిమంతులుగా మారుస్తాడు. పాపము విషయమై దేవుడు చూచి చూడనట్లు ఉంటాడని ఏ ఒక్కరూ తలంచకూడదు. తగిన కాలమందు వారి క్రియలకు దేవుడు ప్రతిఫలం ఇస్తాడు.* ***2 పేతురు 3:9 అందరూ మారుమనసు పొంది రక్షణ పొందాలని దేవుడు కోరుతున్నాడు. ప్రజల పాపాలు, వారి అక్రమం, వేషధారణ మొదలైన అన్ని రకాల దుర్నీతిని విడిచిపెట్టుట కొరకు ప్రవక్తల ద్వారా దేవుడు వారిని హెచ్చరిస్తున్నాడు.***

***యూదా రాజు ఆసా జీవితము. 1రాజులు 15:9***

***చెడ్డ విషయం:*** *ఆసా రాజ్య పరిపాలన దేవునికి నమ్మకమైనదని మరియు అతడు మంచి రాజు అని వ్రాయబడింది. అయినప్పటికీ అతడు తరువాతి సంవత్సరాలలో దేవుని పూర్తిగా అనుసరించలేకపోయాడు. ప్రజలు దైవభక్తి లేని తమ విధానాలను విడిచిపెట్టి కనానీయుల దుర్మార్గపు అలవాట్లనుండి తిరిగేలా ప్రజలను నడిపించడం అతని పరిపాలనలో ప్రాముఖ్యమైన గుర్తింపు పొందింది. దేవునికి కోపాన్ని కలిగించే అలవాట్లనుండి మరియు ఆయన వాక్యాన్ని విడిచిపెట్టే పద్ధతుల నుండి తిరగడమే నిజమైన ఉజ్జీవం.*

*క్రొత్త నిబంధన విశ్వాసులు పరలోక తండ్రి చిత్తాన్ని జరిగించినప్పుడు మాత్రమే పరలోకంలో ప్రవేశిస్తారు. అందుకోసం లోక సంబంధమైన పద్ధతులన్నీ విడిచిపెట్టాలి. వాటి వైపు నుండి దేవుని వైపుగా హృదయాన్ని పూర్తిగా తిప్పుకోవాలి. పరలోకంలో విశ్వాసుల స్థానం దేవుని దర్శనం పట్ల వారి వైఖరిని బట్టి మరియు దానిని వారు బోధించి, అనుసరించే జీవితాన్ని బట్టి నిర్ణయించబడుతుంది. దీని విషయంలో మన నమ్మకమే పరలోకంలో మన మహిమను మరియు ఘనతను నిర్ణయిస్తుంది. ధర్మశాస్త్రం నెరవేర్చడానికి మొదలు పెట్టడానికి ముందు క్రీస్తులో విశ్వాసం ఉంచాలి. ఆయనలో విశ్వాసం ద్వారా దేవుడు మనకి తండ్రి అవుతాడు. ఒక తండ్రిగా ఆయనతో మనకు గల సంబంధాన్ని బట్టి విశ్వాసులు ఆయనకు విధేయత చూపాలి. క్రీస్తులో విశ్వాసం ద్వారా మరియు దేవుని కృప ద్వారా మనలో నివసించే పరిశుద్ధాత్మ వలన విశ్వాసులు ధర్మశాస్త్రాన్ని నెరవేర్చడానికి శక్తిని పొందుతారు. దేవుని వాక్యము విని దాని ప్రకారము జరిగించు వాని ఇల్లు బండమీద కట్టబడి, స్థిరమైన పునాది వేయబడినదిగా ఉంటుంది.*

***అపవాదిని ఎదిరించడానికి దేవుడు తన వాక్యమనే ఆత్మ ఖడ్గాన్ని మనకు ఇచ్చాడు. ఎఫెసీ 6:17. దేవునికి లోబడకుండా అపవాది మనలను తన తంత్రం వలన పక్కదారి పట్టిస్తాడు. కాబట్టి కేవలం కొద్ది కాలం కాక జీవితాంతం వరకు నమ్మకస్తులై, దైవ భయం కలిగి జీవించునట్లు జాగ్రత్త వహించాలి.***

మన ఆధ్యాత్మిక జీవితంలో మన హృదయాన్ని జీవముగల దేవుని వైపు నుండి తొలగి పోకుండా అనునిత్యము భద్రపరుచుకోవాలి. పరిశీలించుకోవాలి. ప్రభువు కృపకు అప్పగించు కోవాలి. పరిశుద్ధాత్మ దేవుని సహాయం పొందాలి. విశ్వాసుల ఆధ్యాత్మిక జీవితం శక్తివంతంగా ఉండాలంటే, కన్నీటి ప్రార్థన అనుభవం తప్పనిసరిగా ఉండాలి. అయితే భారము కలిగిన హృదయము, హృదయ ఆక్రందన అనునవే విజ్ఞాపన ప్రార్థన సారం. ఈ లోకం నరకం వైపు పరుగులు తీస్తుండగా చూస్తూ మౌనంగా ఉండడం ఒక గొప్ప ఆత్మీయ నేరం. ఈ లోకము పాపములను బాధలో నువ్వు ఉండగా కన్నీరు కార్చక, హృదయములో భారము లేకుండా సాధారణ ధోరణిలో ప్రార్థించడం గొప్ప ఆత్మీయ నేరమే.

హృదయము బద్దలైన వారి కొరకు, పాపం ద్వారా నాశనంలో ఉన్న వారి కొరకు కనికరం కలిగి ఉండటం క్రీస్తు లాంటి హృదయాన్ని కలిగి ఉండటమే. ఏడ్చే వారితో ఏడవడము అనగా నీవు క్రీస్తు లాంటి హృదయాన్ని కలిగి ఉండడమే. రోమా 12:15. పాత నిబంధనలో భక్తులైన మోషే మరియు ఇశ్రాయేలు ప్రజలు లోని కొందరు తమ ప్రజల పాపముల నిమిత్తము విలపించారు. సంఖ్యా 25:6. దేవుని ప్రజల కొరకు తాను ఎలా విలపిస్తూ ఉపవాసంతో ప్రార్థించాడు దావీదు సాక్ష్యమిచ్చాడు. కీర్తన 69:10. యెషయా తన ప్రజల అవసరాల నిమిత్తం విలపించాడు. యెషయా 16:9. **దేవుని వెంబడించే వారు తమ విశ్వాసంలో ఎదగడానికి, నిబద్ధతతో వుండడానికి కావలసిన కృపను, పరిశుద్ధాత్మ శక్తిని మరియు ప్రత్యక్షతను దేవుని వాక్యం అందిస్తుంది. నిర్మలమైన వాక్యమనే పాలను అపేక్షించడం వలన మనం రక్షణలో ఎదుగుతాం. 1పేతురు 2:3. దేవుని వాక్యానికి సంరక్షించే శక్తి ఉంది. సకల విధాలైన భక్తి హీనత నుండి వాక్యము మనలను సంరక్షిస్తుంది. హెబ్రీ 1:3.**

## 4.యూదా రాజుల జీవితముల నుండి నేను గ్రహించిన విషయములు.

ప్రాముఖ్యంగా, రాజుల జీవిత విధానాలలో స్పష్టంగా కనబడుతున్న అవిధేయత, దేవుని విషయంలో స్థిరమైన మనస్సు వారికి లేకపోవడం, తమ నమ్మకత్వాన్ని ఆఖరివరకు కాపాడుకోలేకపోవడం, తత్ఫలితంగా వ్యక్తిగతంగా వారికి మాత్రమే గాక దేవుని ప్రజలకు కూడా కలిగిన విపత్తులు మొదలైన విషయాలను గమనించడం ద్వారా అనేక ఆత్మసంబంధమైన హెచ్చరిక పాఠాలు నేర్చుకోవచ్చు.

* దేవుని మార్గాలలో, ఆయన సత్యంలో నిలిచి ఉన్న దానిని బట్టి మనం పొందే విజయం మరియు ఆశీర్వాదాలు ఆధారపడి ఉంటాయి. దేవుని యెడల భయము నిరంతరము మనలో ఉండాలి. శిక్షను తప్పించుకోగలము అనే నమ్మకంతో దేవుని వాక్యాన్ని అతిక్రమించకూడదు. పాపము చేసిన ప్రతి మనిషికి నరక శిక్ష విధించబడుతుంది. పాపము చేయడము అంటే దేవునికి అవిధేయత చూపటం. దేవుని ఆజ్ఞలను ఉల్లంఘించడం.

* దేవుని ఆజ్ఞలను ఉల్లంఘించినప్పుడు శిక్ష తప్పదు. చేతిలో అగ్నిని ఉంచుకొన్నప్పుడు కాల్చకుండా ఉండదు. అలాగే అతిక్రమానికి శిక్ష తప్పదు. రాత్రి తర్వాత పగలు వలె తప్పులకు తీర్పు తప్పదు. ఈసత్యము జీవితకాలము గుర్తుంచుకోవాలి. పాపపు జీవితంలో సంతోషించేటట్లుగా హృదయాన్ని కఠిన పరచు కోకూడదు. మన జీవితంలో మన మాటలు మరియు క్రియలు మొదలైన అన్నింటిలోనూ ఈ సత్యాన్ని మనం విస్మరించకూడదు.

* ఎన్నడు మారని "పరిశుద్ధత" దేవుని స్వభావమై ఉన్నది. కాబట్టి దేవుని ప్రజలు ఆయనకు భయపడి జీవించాలి. దేవునికి భయపడే జీవితం ఆయనను ప్రేమించే హృదయం గల వారికి ఉంటుంది. దేవునిపై ఎక్కువ ప్రేమ గలవారు ఆయనకు ఎక్కువగా భయపడతారు.

* దేవుడు కృపాసమృద్ధి గలవాడు. అదేవిధంగా ఆయన భయంకరమైన ఉగ్రతను చూపించేవాడు. ఆయన కృప ఎంత ఉన్నతమైనదో ఆయన ఉగ్రత అంతే లోతైనది. దేవుని కృపను దుర్వినియోగం చేసే వారికి ఆయన ఉగ్రతను తప్పక అనుభవించవలసిన పరిస్థితి కలుగుతుంది. దేవుని కృపాకాలం మనకు ఉండగానే, ఆయనను మన పూర్ణహృదయముతో, పూర్ణ మనసుతో, పూర్ణ బలముతో, పూర్ణ వివేకముతో సేవించాలి. ఆరాధించాలి. మహిమ పరచాలి. ఆయనకు సాక్షులమై జీవించాలి. ఎందుకంటే దేవుని ప్రేమ అమూల్యమైనది, శాశ్వతమైనది. మనలను ప్రేమిస్తున్న దేవుడు కునుకడు నిద్రపోడు.

* దేవుని దృష్టిలో అపవిత్రత, విగ్రహారాధన, నరహత్య మొదలైన సమస్త కల్మష క్రియలను విడిచిపెట్టాలి. **పాపము భయంకరమైనది. రాజుల పతనమునకు కారణమైన పాపము, సామ్రాజ్యంలను పడద్రోయగల పాపము, కుటుంబములను పాడుచేయు పాపమును, ఈవిధంగా చెప్పవలసి వస్తే పాపం యొక్క ఫలితాలు భయంకరంగా ఉంటాయి.** సొదొమ, గొమొఱ్ఱా పట్టణములు నాశనము చేయబడినప్పుడు ఈ పాపము వలననే లోతు సమస్తాన్ని పోగొట్టుకుని నష్టపోయాడు. ఈవిధంగా చెప్పవలసిన ఉదాహరణలు అనేకం పరిశుద్ధగ్రంథములో కనబడుతున్నాయి.

* ఈ పాపము కలుగజేసే భయంకరమైన నష్టముల వలన సింహాసనములు కదిలించబడి, రాజ్యములు పతనమై పోయాయి. ప్రజలలో ఉన్న పవిత్రత, యధార్ధత, మంచితనం యొక్క స్థిరమైన పునాదులను ఈ పాపము చిన్నాభిన్నం చేసింది. పాపం యొక్క కార్యములు మానవ హృదయంలో ప్రారంభమైన తర్వాత దాని ఫలితంగానే మనుషులు దేవునికి అవిధేయత చూపుతున్నారు.

* మనుషుల ఆత్మీయ జీవితాలకు పాపమే అసలైన అవరోధం. ఆధ్యాత్మికంగా ఎంతగా ఎదిగిన వ్యక్తినైనా క్రిందికి లాగి వేయగలదు. తీవ్రమైన నష్టమును ప్రాణ, ఆత్మ, దేహములకు కలుగజేయగలదు. హృదయశుద్ధి గలవారు దేవుని చూస్తారు. కాబట్టి ఏవిధమైన పాపమునకు చోటు ఇవ్వకూడదు.

* ఈ భయంకరమైన పాపము నుండి ఎవరు తప్పించుకోగలరు? దానికి ఒకే ఒక మార్గం ఉన్నది. ప్రతిరోజు ఏసుక్రీస్తుని వెంబడించాలి. తమను తాము ఉపేక్షించుకోవాలి. మెలకువగా ఉండి ప్రార్థన చేయాలి. దేవుని పరిశుద్ధతలో నడుచుకోవాలి. మంచి హృదయమును కలిగి ఉండాలి. దీనత్వమును కలిగి ఉండాలి. దేవుని రాజ్యమును మరియు ఆయన నీతిని నిరంతరం వెదకాలి. పరిశుద్ధాత్మ దేవునికి సంపూర్ణముగా సమర్పించుకోవాలి.

* కృతజ్ఞత జీవితం లేకపోతే మనుషులు దేవునికి అవిధేయత చూపిస్తారు. అన్నింటినీ కృతజ్ఞతతో చేయడమే దేవుని సేవించుటకు సరియైన మార్గము. దేవుని సేవించుటకు మరియు ఆయన పనిని జరిగించుటకు ఇట్టి హృదయము అవసరమై ఉన్నది. దేవుడు మనకు ఎన్నో ఉపకారములు చేశాడు. వాటిని గూర్చి మనం సరిగ్గా అర్థం చేసుకోగలిగితే, ఖచ్చితంగా దేవునికి ఋణపడి ఉన్నామని గ్రహించగలం. జీవితంలో శ్రమను బట్టి సందేహించడం, దేవునిపై సణగడం చేయలేము.

* దేవుని ఆజ్ఞలకు లోబడడం  కష్టమని అనేకులు అనుకుంటారు. ఇది నిజం కాదు. దేవుని ఆజ్ఞను మన ఆశీర్వాదం కొరకు నిర్ణయించబడ్డాయి. దేవుడు ప్రేమ కలిగిన తండ్రి, ఆయన మనలను కొన్నింటిని చెయ్యవద్దు అని చెప్పాడంటే, అవి మనలను బాధించి, నాశనం చేస్తాయని ఆయనకు ముందే తెలుసు.

* ఏవి శ్రేష్టమైనవి? ఘనమైనవి మరియు మంచివి అనే విషయాలను పరిశుద్ధ గ్రంథములో దేవుడు రాయించాడు. వాటిని మనం అనుసరించుటకు తీర్మానం తీసుకోవాలి. మనము మనుషుల ఘనతను ఆశించనా లేక దానిని పొందిన, కృతజ్ఞతతో  ప్రభువును సేవించాలి. దేవుడు మనకు తీర్పు తీర్చే రోజున ఆయన వద్ద బహుమానం పొందేటట్లుగా మనం జీవించాలి. దేవుడు మనిషి కొరకు నెరవేర్చిన వాస్తవాలను విశ్వాసము ద్వారా స్వతంత్రించు కోవటమే దేవుని కృపను అనుభవించటం.

* మనిషికి కావలసినది విశ్వాసము. దేవునికి చెందవలసినది మహిమ. విశ్వాసము అంటే దేవుని వాస్తవాలు మనిషి యొక్క అనుభవముగా మారుట. పరిశుద్ధ గ్రంథములో మనం చూసేవి దేవుని వాస్తవాలు. ఆయన పరిశుద్ధ సత్యాలు. విశ్వాసంతో వాటిని మన అనుభవంలోకి తెచ్చుకోవాలి. దేవుడు వాక్యమై ఉన్నాడు. ఆయనలో జీవముండెను.

* రక్షణ పొందిన వారిని దేవుడు ఉన్నతమైన స్థానంలో ఉంచాడు. ప్రభువైన యేసుతో మనము ఏకం అవ్వడం ద్వారా ఆయన విజయం లన్నియు మనవే. అయితే ఇప్పుడు మన ప్రశ్న ఏమిటంటే? మనం ఏవిధంగా ఏసుప్రభువు చేసిన వాటిని అన్నింటిని, ఆయన విషయాలన్నింటినీ అనుభవించగలం? విశ్వాసము అనే మెట్టు ఉన్నది దీనిని మనం ఎక్కాలి. మనము దేవుని పిల్లలము. దేవుని వన్నియు ఇప్పుడు మనవి. 1కొరింథీ 3:21-23.

* ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా మనకు జ్ఞానమును, నీతి మరియు పరిశుద్ధతను మనకు కలిగాయి. పరలోకములోని నీతి సమాధానములు మరియు పరిశుద్ధతను మనలోనికి తెచ్చుటకు ఆయన భూమి మీదికి వచ్చారు.

* మన క్రైస్తవ జీవితము ప్రభావవంతంగా ఉండాలంటే, బలంగా ఉండాలంటే, దేవుడు మన కొరకు ఏసుక్రీస్తులో చేసిన దానిలో వేరు పారి స్థిర వాక్యమును విని స్థిరపడుట. మన హృదయమే దేవుని ఆలయం. దేవుని వాక్యాన్ని వినినప్పుడు మనలో విశ్వాసం కలుగుతుంది

* దేవుని వాక్యము నెరవేరునట్లుగా ఆ గొప్ప విశ్వాసాన్ని మనంతట మనమే కలిగి ఉండలేము. గొప్ప విశ్వాసాన్ని మనంతట మనమే కలిగి ఉండలేము గాని దేవుని వాక్యమే మనము కలిగి ఉండవలసిన విశ్వాసంలోనికి నడిపిస్తుంది.

* వినుట వలన విశ్వాసం కలుగుతుంది. జీవముతోశక్తితో నిండిన దేవుని వాక్యాన్ని మనం అనుసరించాలి. ఈ విధముగా మనం చేసినప్పుడు రక్షించే సజీవమైన విశ్వాసము వాక్యం ద్వారా మన హృదయంలో కలుగుతుంది.

* శాశ్వతమైన దేవుని వాక్యం ప్రతి పాపి హృదయంలో నూతనమైన మార్పులు తీసుకొని రాగలరు. విశ్వాసము మరియు విధేయత లోనికి నడిపించే నమ్మకాన్ని వాక్యము మనలో కలుగజేస్తుంది. విశ్వాసము ద్వారా దేవుని శక్తి మరియు ఆయన జీవము మనలో పనిచేస్తాయి.

* విశ్వాసము ద్వారా దేవునికి విధేయత చూపినప్పుడు ఆశ్చర్యకార్యాలు మరియు గొప్ప విజయాలు కలుగుతాయి. ఈ అనుభవం లేకపోతే దేవునికి అవిధేయత చూపిస్తాం. అవిధేయత వలన కలిగే ఫలితాలు తీవ్రమైనవిగా ఉంటాయి. విశ్వాస మార్గంలో జీవం ఉంది. విశ్వసించడానికి మరియు విధేయత చూపటానికి ప్రార్థన, వాక్యము మనకు శక్తిని మరియు ప్రోత్సాహాన్ని అందిస్తాయి.

## 5. యూదా రాజైన అబీయాము జీవితం నన్ను ప్రభావితం చేసింది.

*1రాజులు 15:3 నెబాతు కుమారుడును రాజునైన యరొబాము యేలుబడిలో పద్దెనిమిదవ సంవత్సరమున అబీయాము వారిని ఏల నారంభించెను. అతడు మూడు సంవత్సరములు ఎరుషలేములో రాజుగా ఉండెను.*

*1రాజులు 15:3 అతడు తన తండ్రి పూర్వం అనుసరించిన పాప మార్గములన్నిటిలో నడిచెను. తన పితరుడైన దావీదు హృదయము దేవుని యెడల యదార్థముగా ఉన్నట్లు అతని హృదయము యదార్థముగా లేదు.*

*ఈ వ్యక్తి ప్రారంభంలో కొంత కాలం మాత్రమే దేవునికి నమ్మకంగా జీవించాడు. తన జీవితకాలమంతా దేవుని యందు భయభక్తులు కలిగి జీవించలేదు. ఇతర దేవతలను అనుసరించకుండా దేవునికి నమ్మకంగా జీవించలేదు. దేవుని వెంబడించడానికి పరిపూర్ణంగా ఆయనకు సమర్పించుకోలేదు.*

*అయితే తన భక్తుడైన దావీదును బట్టి దేవుడు అతని సంతానపు వారిపై కృప చూపించాడు. అతని సింహాసనాన్ని స్థిరపరిచాడు.*

*దేవుడు ఆశీర్వదించే దేవుడు. అయితే ఆయన తనకు విధేయులైన వారిని ఆశీర్వదిస్తాడు. తన యందు నమ్మకస్తులైన వారి యందు సంతోషిస్తాడు. దేవుని వాక్యం అనేక వాగ్దానాలతో ఉన్నది. దేవుడు తన ప్రజల కొరకు వాటన్నింటిని ఖచ్చితంగా నెరవేర్చుతాడు. దేవుడు తన ప్రజలను క్రమశిక్షణ చేసే సమయంలో తప్ప, మిగిలిన అన్ని సమయాల్లో వారిని తప్పకుండా ఆశీర్వదిస్తాడు. ప్రత్యేకించి తనకు విధేయత చూపించే తన ప్రియమైన పిల్లల్ని సదా ఆశీర్వదించాలనే ఆయన ఆశిస్తాడు.*

మనం దేవుని కొరకు జీవించాలి. ఆయనను ఆరాధించాలి. పాపానికి వ్యతిరేకంగా జీవించాలి. మరణం వరకు నమ్మకంగా జీవించాలి. ఇట్టి జీవితం ఆయనకు సజీవయాగముగాను, యుక్తమైన సేవ గానూ ఉంటుంది. దేవుని వెంబడించే వారు మంచి శిష్యుల వలె, నమ్మకమైన శిష్యుల వలే జీవించాలి. నమ్మకత్వం దేవుని దీవెనలను పొందేలా చేస్తుంది. విధేయత ఆశీర్వాదాలకు మార్గం. మనం దేవునికి విధేయులమై ఆశీర్వదించబడుతూ, ఇతరులకు ఆశీర్వాదాలను పంచేవారముగా వుండాలి.

మనము మంచి క్రియలను చేయుటలో ఐశ్వర్యవంతులుగా ఉండాలి. 1తిమోతి 6:18. మన మంచి క్రియల ద్వారా ప్రజలకు ఆశీర్వాదకరంగా జీవించవలసినవారముగా ఉన్నాము. మత్తయి 5:16. క్రైస్తవులు దేవుని ఆశీర్వాదముల కొరకు మధ్యవర్తిత్వం వహించగల ఒక అద్భుతమైన మార్గం ప్రార్ధన. మన అనుదిన జీవితంలో మనకు ఎదురయ్యే ప్రతి ఒక్కరి కొరకు ప్రార్థించే ఆధిక్యత మరియు అవకాశం మనకు ఉన్నాయి. మన దేశ నాయకులు మరియు సంఘ నాయకులతో ప్రారంభించి, శ్రమలు, బాధలు మరియు అవసరతలలో ఉన్నవారికి కొరకు మనం ప్రార్థించవచ్చు. వారి కొరకు దేవుని ఎదుట మధ్యవర్తిత్వం వహించవచ్చు. మన ప్రార్థనల ద్వారా వారిపై ఆశీర్వాదాలు జల్లు కురిపించవచ్చు.

మన కుటుంబ సభ్యులతో, సన్నిహితులైన స్నేహితులతో ప్రారంభించి, అనుదినం మనకు ఎదురయ్యే అనేక మందికి మనం దేవుని ఆశీర్వాదాలకు ప్రతినిధులముగా ఉండవచ్చు. మా కొరకు ప్రార్థించండి అని ప్రజలు మనకు చేసే ప్రతి చిన్న విన్నపం కూడా దేవుని ఆశీర్వాదం కొరకు వారు చేసే అభ్యర్థనే. దేవుని విశ్వసించిన వారంగా మనము జీవితంలో ఇతరులను ఆశీర్వదిస్తూ ముందుకు నడవాలి. ఆశీర్వాదపు ఊటగా ఉండాలి.

ఎడతెగని ప్రార్థన అనేకులకు దీవెనకరంగా ఉంటుంది. విసుగక నిత్యము ప్రార్థించమని ఏసుక్రీస్తు బోధించారు. పాపంపై విజయం పొందడానికి, దేవునికి లోబడి జీవించటానికి ప్రార్థన తప్పనిసరి. కొండలను కదిలించే శక్తి ప్రార్థనకు ఉంది. పాపం చేయడానికి ప్రేరేపించే అపవాది శక్తులను ఎదిరించగలిగిన ఆయుధం ప్రార్థన. ప్రార్థన చేయడానికి పరిశుద్ధాత్ముడు మనలను ప్రోత్సహిస్తున్నాడు. మన కొరకు ఆయన కూడా విజ్ఞాపన చేస్తున్నాడు. దేవుని ఎదుట యోగ్యమైన ప్రార్థనలు చేయడానికి పరిశుద్ధాత్మ మనకు సహాయం చేస్తాడు.

తన పిల్లలు కొండల లాంటి కష్టాలని ఎదుర్కొని వాటిని కదిలించాలి అని దేవుని ఆశ. వాటి ద్వారా మనము అడ్డగించబడాలని కాదు. విశ్వాస ప్రార్థనతో అవరోధాలను తొలగించాలని దేవుని ప్రణాళిక. విశ్వాస ప్రార్థనతో దీనిని మనం సాధించగలం. విజయం కొరకు ఆ శక్తితో ప్రారంభించినప్పుడు ఇది సాధ్యం. ఎక్కువగా ప్రార్థించాలి. నిరంతరం ప్రార్థించాలి. అన్ని సమయాలలో ప్రార్థించాలి. ప్రతి పరిస్థితుల్లోనూ ప్రార్థించాలి. ప్రార్థనకు అవరోధాలను తొలగించుకోవాలి. అందరి కొరకు ప్రార్థించాలి. అన్ని సమస్యల కొరకు ప్రార్థించాలి.

మనం ప్రార్థిస్తున్నప్పుడు పరిశుద్ధాత్ముడు లేఖనాలను జ్ఞాపకం చేస్తాడు. వాక్యాన్ని నమ్ముతూ, వాక్యాన్ని అనుసరిస్తూ ప్రార్థించినప్పుడు ఫలితాలు అద్భుతంగా ఉంటాయి. విధేయతతో కూడిన ప్రార్థన దేవునికి ఇష్టమైనది.

దేవుడు అహంకారులను ఎదిరిస్తాడు. దీనులకు కృపను ఇస్తాడు. అహంకారులకు వారి యొక్క సిద్ధాంతములే ముఖ్యము. ఇట్టి వారు నిజమైన దేవుని ఆశీర్వాదం కోల్పోతారు. నిత్యజీవం నుండి వేరైపోతారు. గర్వము పాపముకు మూలము. పాపం మరణానికి దారి తీస్తుంది.

తండ్రియైన దేవుడు ఆజ్ఞాపించిన వాటిని గైకొనవలెనని ఏసుక్రీస్తు బోధించాడు. మత్తయి28:10. ప్రభువును ప్రేమించేవారు మొదటిగా పూర్ణహృదయముతో ఆజ్ఞలను తెలుసుకుంటారు. తరువాత వాటికి విధేయత చూపుతారు. యోహాను 14:21. ధర్మశాస్త్రము ద్వారా ఒక వ్యక్తి పాపినని గ్రహించే అవకాశం ఉంది. అయితే పాపము చేయకుండా ఉండే శక్తి విధేయత చూపే వారికి దేవుని నుండి లభిస్తుంది. రక్షకుడైన యేసుక్రీస్తు మరియు పరిశుద్ధాత్మ దేవుని సహాయము వల్లనే పరిశుద్ధంగా జీవించే శక్తి కలుగుతుంది.

అయితే దేవుడు ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా మనతో క్రొత్తనిబంధన చేశాడు. ఇప్పుడు మనకు ఆజ్ఞలు మాత్రమే కాకుండా, ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా జీవమును మరియు మాదిరి మనకు అనుగ్రహించియున్నాడు. దేవుని ఆజ్ఞలకు మనము లోబడగలము అనే సత్యాన్ని యేసుక్రీస్తు ఈ భూమి మీద జీవించి చూపించారు. మన వలె ఆయన జీవించాడు కానీ దేవుని ప్రతి ఆజ్ఞను నెరవేర్చాడు. క్రొత్తనిబంధనలో తన ధర్మ విధులను మన మనసులో ఉంచి మరియు మన హృదయములను మీద వాటిని రాశాడు. మనకు దేవుడు తోడుగా ఉంటానని వాగ్దానం చేశారు. హెబ్రీ 8:10. పరిశుద్ధాత్ముడు మనలో నివసిస్తూ దీనిని అంతటినీ జరిపిస్తాడు. మనకు సహాయకుడిగా పరిశుద్ధాత్ముడు ఉన్నారు. దేవుని చిత్తము మనకు చూపిస్తాడు. మనలో ఉండి ఆయన చిత్తాన్ని జరిగించేలా మనకు సహాయం చేస్తాడు.

దేవుని యందు విశ్వాసముగల వారిగా మన అవసరాల కొరకు దేవుని వైపు చూడాలి. దేవునికి లోబడి జీవించుట ప్రతి ఆశీర్వాదానికి మూలమైయున్నది. మనుషుల నుండి దేవుడు నిజమైన విధేయతను కోరుకుంటున్నాడు. అర్పణల కంటే మాట వినుట దేవుని దృష్టిలో శ్రేష్టం. మనుషులకు ఇదే ఆశీర్వాదకరం.

దేవునికి నిజమైన విధేయత చూపని వేషధారణను క్రీస్తు ఖండించాడు. ప్రస్తుత దినాలలో అనేకులు దేవునికి అవిధేయత చూపిస్తున్నారు. విశ్వాసములేని వారైయున్నారు. విశ్వాసము లేని మూర్ఖత్వముగా ప్రవర్తిస్తున్నారు. దేవుని కనికరమును గుర్తించలేని స్థితిలో ఉన్నారు. దేవుని వలన జీవిస్తూ దేవునికి విలువను ఇవ్వలేని స్థితిలో ఉన్నారు. దేవుని దీర్ఘశాంతమును చులకనగా ఎంచుతున్నారు. శ్రమలలో, ఇబ్బందులలో సహితము దేవునికి మనము విధేయత చూపాలి. దేవునికి విధేయత చూపని మత సంబంధమైన క్రియలు, ఆచారాలు దేవునికి అసహ్యమైనవి. చాలామంది రక్షణ పొందుతారు. కానీ పాపం చేయాలి అనే ఆశను ఇంకా కలిగి ఉంటారు. ఎందుకంటే వారు తమ కొరకే తాము జీవించాలి అనుకుంటారు. అలాంటి ధోరణి ఉన్నంతవరకు పాపమును జయించలేరు. దేవుని కొరకు జీవించాలి అనే సంకల్పం ఉన్నప్పుడు పాపమును జయిస్తారు. దేవుని పరిశుద్ధత మనము కలిగి జీవించటమే ప్రధాన లక్ష్యం అయి ఉండాలి. అప్పుడు దేవుని సహాయం మనకు మెండుగా లభిస్తుంది. పాపాన్ని అసహ్యించుకోవాలి. పవిత్రతను ప్రేమించాలి. వాక్యాన్ని అనుసరించాలి. ఆజ్ఞలను పాటించాలి. క్రీస్తు వలే జీవించాలి. దేవుని కొరకు పాప క్రియలను విడిచిపెట్టాలి.

ఈ లోకంలో మారుమనస్సు పొందని ప్రజలు, పాపపు నిర్ణయాలు తీసుకుంటారు. పాపపు క్రియలు చేస్తారు. చెడుతనంలో జీవిస్తారు. పాపానికి బానిసలవుతారు. పాపం వారిని పరిపాలిస్తున్నది. దుష్టుడు వారిని నియంత్రిస్తాడు. దేవుని ఉగ్రత వారి మీద ఉంటుంది. నరకం వారికొరకు సిద్ధం చేయబడింది. పాప ఫలితాలు భయంకరంగా ఉంటాయి. జీవితంలో చేదైన ఫలితాలు ఉంటాయి. దుఃఖము, అశాంతి, అపజయము వంటి బాధాకరమైన పరిస్థితులు కలుగుతాయి.

## 6. యూదా రాజైన ఆసా జీవితంతో నన్ను పోల్చుకొనగలను.

*1రాజులు 15:9-14 "రాజైన ఆసా దినములన్నియు హృదయపూర్వకంగా యెహోవాను అనుసరించెను". ఫలితంగా అతని రాజ్యము వర్ధిల్లింది.*

*** నేను కూడా జీవితంలో అనేక విషయాల్లో దేవుని మాట వినినప్పుడు, విధేయత కలిగి నడుస్తున్నప్పుడు అనేక ఆశీర్వాదాలను అనుభవించాను. దేవుడు నాకొరకు చేసిన కార్యాలను సాక్ష్యముద్వారా అనేకులకు తెలియజేశాను. దేవునికి విధేయత చూపిస్తూ, ఆయన ద్వారా పొందిన నెమ్మది, విజయాలు, ఆశీర్వాదాలు ఎంత గొప్పగా ఉంటాయో అనుభవించాను.*

*పరిశుద్ధగ్రంథములో మనము గమనించినప్పుడు, ఇతని పరిపాలన నమ్మకమైనదిగాను, మంచిరాజు గాను ఉన్నట్లు మనము చూడగలము. అంతేకాకుండా విగ్రహ సంబంధమైన ఆచారాలను నిర్మూలించాడు. కాబట్టి ప్రజలు దేవునికి ఇష్టమైన రీతిలో జీవించారు. ప్రజలు దేవుని సేవించడానికి వారిని ప్రోత్సహించాడు. దేవునికి కోపాన్ని కలిగించే విధానాలకు వారిని దూరంగా ఉంచాడు. ఎందుకంటే ప్రజలు దేవుని వాక్యాన్ని అంగీకరించకపోతే, దేవుని మాటకు లోబడకపోతే దేవుని సహాయం వారికి ఎన్నటికీ దొరకదు. ఫలితంగా అనేక సార్లు శత్రువుల చేతిలో ఓడిపోయారు. కాబట్టి ప్రతి తరంలో ప్రతి వ్యక్తి దేవుని వాక్యానికి కట్టుబడి, ఆయన మార్గాలలో జీవించడం ఎంతో అవసరం. అత్యంత ప్రాముఖ్యం.*

*** తర్వాతి కాలంలో ఆసా తప్పిపోయాడు. ఈ వాక్యం మనకు ఏమి జ్ఞాపకం చేస్తుంది అంటే? దేవుని ఎదుట విశ్వాసులమైన మనము తప్పిపోవడం సహజంగానే జరుగుతుంది. రక్షణ పొందిన విశ్వాసులు పాపము చేయరు అనే గ్యారెంటీ ఏమీ లేదు. ప్రభువు రక్తములో కడుగబడినా, విమోచన పొందిన అనుభవం ఉన్నప్పటికీ పాపపు నియమం విశ్వాసిలో పని చేస్తూనే ఉంటుంది. ఇది విశ్వాసులు అంగీకరించాల్సిన చేదు నిజం.*

విశ్వాస జీవితంలో పాపనియమం పని చేస్తుంది కనుక అపవాది విశ్వాసులపై నేరస్థాపన చేస్తూనే ఉంటాడు. అంతేకాకుండా వారు పాపము చేయడానికి వారిని ప్రేరేపిస్తూ ఉంటాడు. అయితే యేసుక్రీస్తు విశ్వాసుల పక్షాన తండ్రి ఎదుట ఉత్తరవాదిగా ఉంటున్నాడు. ఏసుక్రీస్తు బలియాగం ద్వారా విశ్వాసులు ఉచితంగా నీతిమంతులుగా తీర్చబడ్డారు. తండ్రియైన దేవుని ఎదుటివారిని నిలబెట్టాడు. ఏసుక్రీస్తు విశ్వాసుల నిమిత్తము దేవుని ఎదుట నిరంతరం విజ్ఞాపన చేయుచున్నాడు. రోమా పత్రిక ఈ విషయాన్ని వెల్లడి చేస్తుంది.

*** త్రోవ తప్పిపోయే అవకాశాలు ఎన్ని ఉన్నప్పటికీ సహాయము చేయగల దేవుని కుమారుడైన ఏసుక్రీస్తు విశ్వాసులకు ఉన్నాడు. మన రక్షణ దేవునిలో ఆరంభమయింది. జగత్తు పునాది వేయబడక ముందే దేవుడు మనలను క్రీస్తులో ఏర్పరుచుకున్నాడు. తన కొరకు నిర్ణయించుకున్నాడు. దేవుడు మనలను సంపూర్తిగా రక్షించడానికి ఆసక్తి కలిగియున్నాడు. ప్రతి ఒక్కరూ దీనిని అర్థం చేసుకోవాలి. దేవుని వెలుగులోనికి రావాలి. దేవుని జీవం పొందాలి. దేవుని కృపను అనుభవించాలి. దేవుని మార్గాలలో నడవాలి. దేవుని చిత్తమును అనుసరించాలి. వినయ విధేయతలు, భయభక్తులు కలిగి దేవుణ్ణి సేవించాలి.

*** దేవుని వాక్యాన్ని ధ్యానించాలి. దాని వలన మంచి ఫలితం ఉంటుంది. రక్షణ అంతటికి ప్రధానమైన నియమం దీనత్వము. దేవుని బలిష్టమైన చేతిక్రింద దీనమనస్సు కలిగి జీవించాలి. అప్పుడు తగిన సమయమందు దేవుడు హెచ్చించును. ప్రతిరోజు క్రీస్తును వెంబడించాలి. అది దీనమనస్సుతో చేయాల్సినపని. ఒకవేళ నాకు అహంకారమైన మనస్సు లేదని ఒక వ్యక్తి చెప్పవచ్చు. కానీ ఆ వ్యక్తి దేవుని వాక్యానికి విధేయత చూపకపోతే అది దీనత్వం లేకపోవడమే. విధేయత దేవునికిష్టమైనది.

దేవుని వాక్యాన్ని సరిగ్గా ఉపయోగించుకోవడం ద్వారానే దేవుని పిల్లల ఆధ్యాత్మిక జీవితం ఆధారపడి ఉంటుంది. ఒక క్రైస్తవుడు అన్నిటినీ వివేచిస్తాడు. దేవుని చిత్తము అయిన వాటికి ప్రాధాన్యత ఇస్తాడు. దేవుని యందు విశ్వాసము పవిత్రమైన విధులను అనుసరించునట్లు చేస్తుంది. పవిత్రమైన జీవితం, విశ్వాస జీవితం, యదార్థమైన హృదయం కలవారికి దేవుని సన్నిధి ఎల్లప్పుడు తోడుగా ఉంటుంది. ఆశీర్వాదం పొందాలి అంటే హృదయంలో నమ్మాలి. నోటితో ఒప్పుకోవాలి. రోమా 10:9.

మన హృదయం దేవునికి నివాసం. విశ్వాసంతో మనం జీవించినప్పుడు దేవుడు మనలో నివసిస్తాడు. దేవుడు మనలను పరిపాలిస్తాడు. దేవుడు మనలను నడిపిస్తాడు. దేవుడు మనలను నియంత్రిస్తాడు. దేవుడు మన పరిస్థితులను స్వాధీనపరచుకుంటాడు. మేలు కొరకు సమస్తం జరిపిస్తాడు. మహిమ ఘనతలు ఆయనే పొందుకుంటాడు. తన మహిమ కొరకు మనలను వాడుకుంటాడు. తన కార్యాలు మన కొరకు జరిగిస్తాడు. మన ద్వారా దేవుడు తన ప్రభావాన్ని ప్రజలకు చూపిస్తాడు.

ఏసుక్రీస్తు లేకుండా రక్షణ మరియు ఆత్మ సంబంధమైన అభివృద్ధిని ఎవరు పొందలేరు. అన్ని దేవుని ఆధీనంలోనే ఉన్నాయని ఆయన సమర్థుడని మనం నమ్మాలి. సంపూర్ణంగా ఆయనకు సమర్పించుకోవాలి. విధేయత కలిగి జీవించాలి. ఆయనకి ఇష్టమైన కార్యాలు చేయాలి. ఆయన కృప నిత్యము ఉంటుంది. ఆయన ప్రేమ తరతరములు ఉంటుంది. కొలత లేని ఆత్మతో ఆయన మనలను నింపుతాడు. తన కృపా వరములతో బలపరుస్తాడు. నిరీక్షణకు గొప్ప కారణం దేవుని విశ్వాస్యత. దేవుని మంచితనాన్ని జ్ఞాపకం చేసుకుంటూ ఆయనకు కృతజ్ఞతాస్తుతులు తెలియజేయాలి. తన మాట వినని వారికి ఆయన ప్రతి దండన చేస్తాడు.

## 7. యూదా రాజులను ప్రభావితం చేసిన విషయాలు.

***భక్తి హీనత*** *అనే చెడ్డ లక్షణం యూదా రాజైన* **రెహబాము** *జీవితమును ప్రభావితం చేసింది. 1 రాజులు 14:21. కేవలం కొద్ది కాలమే ఇతడు దేవుని యందు భక్తిగా జీవించాడు. తర్వాతి కాలంలో తప్పిపోయాడు. భక్తి హీనతను కలిగి జీవించే రాజుకు మరియు ప్రజలకు దేవుని తీర్పు ప్రతి దండనగా వస్తుంది. దేవుని యందు భయభక్తులు కలిగి జీవించడం ఆశీర్వాదకరం. తన యందు భయభక్తులు కలిగి జీవించేవారిని ఏ భేదం లేకుండా దేవుడు దీవిస్తాడు. బైబిల్ అంతటిలో మనం కనుగొనే సత్యం ఇది. దేవునియందు భయభక్తులు కలిగిన జీవితం ఆశీర్వాదానికి, అభివృద్ధికి దారితీస్తుంది. అయితే దేవుని యందు భయభక్తులు లేని జీవిత విధానం ఎవరు కలిగి ఉంటారో వారిని భక్తిహీనులుగా బైబిల్ తెలియజేస్తుంది. దేవుని ఆశీర్వాదాలు పొందడానికి దేవునియందు భయభక్తులు కారణమవుతాయి. ఇందుకు భిన్నంగా దేవుని ఉగ్రతను మనుషుల మీదికి తీసుకు వచ్చేది భక్తి హీనత అనే అవలక్షణం. భక్తిహీనత వలన మనుష్యులు దేవుని శాసనాలను విస్మరిస్తారు. భక్తిహీనులు దేవుని ఆజ్ఞలను విడిచి తిరుగుతారు. భక్తిహీనులలో దుష్టత్వం పనిచేస్తుంది. అందుకే దుష్టుల మార్గము నాశనమునకు నడిపిస్తుంది. దేవునియందు భయభక్తులను విడిచి పెట్టడమే భక్తి హీనత. భక్తి కలిగిన దీనులైన వారికి దేవుడు తన మార్గమును తెలియజేస్తాడు. దేవుని మార్గాలలో నడిచేవారు నీతిమంతులు అవుతారు. కాబట్టి నీతిమంతుల మార్గములో జీవము కలుగుతుంది. నీతిమంతుల మార్గము జీవమునకు దారితీస్తుంది. దేవుని నిబంధన గైకొనుచు ఆయన శాసనముల విషయములో నమ్మకముగా జీవించే వారికి దేవుని కృపా క్షేమములు లభిస్తాయి. అయితే దేవుని యందు భయభక్తులు కలిగి జీవించడం జీవితకాలం కొనసాగవలసిన ప్రక్రియ. ఈ క్రమంలో భక్తి హీనత అనే చెడ్డ లక్షణం మనలను ప్రభావితం చేయకుండా జాగ్రత్త వహించాలి. దీని కొరకు ప్రతి దినం మన ఆత్మీయ జీవితాన్ని పరిశీలించుకోవాలి. దేవుని యందు విశ్వాసము మనలో దినదినము అభివృద్ధి చెందాలి.*

**భక్తి హీనతను కలిగించే కొన్ని విషయాల పట్ల జాగ్రత్త వహించాలి.** దేవుణ్ణి ఆరాధించి, సేవించి ఆయన దీవెనలు పొందాలని కోరుకునేవారు శుద్ధమైన హృదయముతోనూ, నైతిక జీవితంలోనూ ఆయనను అనుసరించాలి. ఈ సత్యాన్ని దావీదు భక్తుడు తన కీర్తనలో రాశాడు. కీర్తన 24:4. శుద్ధమైన హృదయము అంటే, అంతరంగ పవిత్రత, సరైన ఉద్దేశ్యాలు, లక్ష్యాలు కలిగి ఉండటం అని అర్థం. ప్రస్తుత కాలం దేవుని యందు భయభక్తులు కలిగి ఆయనను వెంబడించే వారు రాబోతున్న కాలంలో వారి హృదయము దేవుని నుండి తొలగి పోకుండా జాగ్రత్త పడాలి. వారి హృదయము లోపలికి అనైతికమైన మరియు అపవిత్రమైన కోరికలు లేదా లక్ష్యాలు ప్రవేశించకుండా జాగ్రత్తపడాలి. ఎందుకంటే హృదయశుద్ధి గలవారు మాత్రమే దేవుని చూడగలరు. మత్తయి 5:8. దేవుడు తన ప్రజల పట్ల తనకు గల మహా ప్రేమను వ్యక్తం చేస్తున్నాడు. దేవుని యందు భయభక్తులు గల వారు దేవుని ఆశీర్వాదాలను మరియు ఆయన స్వభావమును గుర్తిస్తారు. దేవునితో సన్నిహిత సహవాసము ఆయన యందు భయభక్తులు కలిగి ఉండటం ద్వారా సాధ్యమవుతుంది. దేవుడు తన ప్రణాళికలను మరియు తన ఉద్దేశాలను తనయందు భయభక్తులు కలిగిన వారికి తెలియజేస్తాడు. ఎవరైతే దేవుని యందు భయభక్తులు కోల్పోతారో అలాంటి వారు దేవుని మార్గాలను విడిచి తమ సొంత ఆలోచనల ప్రకారం జీవిస్తారు. మానవ ఆలోచనలు పాపముతో కూడినవి. మానవ ఆలోచనలతో కొనసాగడం ఆత్మీయ జీవితానికి నష్టం కలిగిస్తుంది. భక్తిహీనుల అయిన మనుషులు దేవునికి వ్యతిరేకమైన నిర్ణయాలు తీసుకుంటారు. దేవునికి ఆయాసకరమైన మార్గములలో కొనసాగుతారు. ఫలితంగా ఆధ్యాత్మిక మరియు భౌతిక నష్టాలను అనుభవిస్తారు. మరొక విషయం ఏమిటంటే దేవునియందు భయభక్తులు లేనివారు, క్రమక్రమంగా దేవునియందు భయభక్తులు కోల్పోతున్న వారు శ్రమలు మరియు శోధనలు కలిగినప్పుడు దేవుని విడిచిపెట్టే లోకాన్ని అనుసరిస్తారు. అయితే దేవుని యందు భయభక్తులు గల వారు శ్రమలు శోధనలు ఎదుర్కొంటున్నప్పుడు దేవుడు వారికి సహాయం చేస్తాడు. యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట గొప్ప ధైర్యమును పుట్టిస్తుంది అని బైబిల్లో వ్రాయబడింది.

కీర్తన 25:14 ప్రకారం, దేవుని యందు భయభక్తులు కలిగి చెడుతనమును విడిచి పెట్టిన వారికి దేవుని గూర్చిన వ్యక్తిగత జ్ఞానం, ఆయనతో సన్నిహిత సహవాసం తప్పక లభిస్తాయి. ఈ విధంగా దేవుని యందు భయభక్తులు కలిగి జీవించేవారు దుష్టుని నాశనకరమైన మార్గములను తప్పించుకుంటారు. చెడు మార్గములను అసహ్యించుకుంటారు. ఎందుకంటే యెహోవా యందు భయం పవిత్రమైనది. పవిత్రమైన జీవిత విధానమే దేవుని యందు భయభక్తులు కలిగి ఉన్నారు అనడానికి నిజమైన సాక్ష్యం. తనయందు భయభక్తులు కలిగిన వారి నిమిత్తం దేవుడు ఆనందిస్తాడు. వారిని ఆశీర్వదిస్తాడు. కీర్తన 33:18-19 ప్రకారం యెహోవా దృష్టి ఆయన యందు భయభక్తులు గల వారి మీద నిలుచున్నది. దేవుని దృష్టి మనుషులందరి మీద ఉంది. అయితే ఆయన యందు భయభక్తులు గలవారి మీద అది మరింత ప్రత్యేకమైన విధానంలో నిలుస్తుంది. దేవుని దృష్టి అనేది శ్రద్ధతో కూడిన ప్రేమను, దేవుని ప్రత్యక్ష పర్యవేక్షణను తెలియజేస్తున్నది. కొన్ని విపత్కర పరిస్థితుల నుండి, అపవాది దాడుల నుండి దేవుడు వారిని తప్పిస్తాడు, తన కొరకు వారిని భద్రపరచుకుంటాడు. కాబట్టి దేవుని యందు భయభక్తులు గలవారు సంతోషిస్తారు. శ్రమలలో ఆనందిస్తారు. నిరీక్షణతో జీవిస్తారు. విశ్వాసంతో అద్భుతాలు చూస్తారు. సహనంతో శోధనలను జయిస్తారు. వాగ్దానాలను స్వతంత్రించుకుంటారు. విపత్కర పరిస్థితులలో వెనుదీయక ముందుకు సాగిపోతారు. వారి భక్తి వారికి ధైర్యాన్ని పుట్టిస్తుంది. దేవుని యందు భయభక్తులు గలవారు దేవుని నీతిని ప్రేమిస్తారు. దేవుని నీతి స్వభావాన్ని తమలో రూపొందించుకుంటారు. దేవుని నీతిని ఆయన రాజ్యాన్ని వెతుకుతారు. పైనున్న వాటి మీదే మనసు పెట్టుకుంటారు. ఈ లోకంలోని సంగతులను అంటే దేవుని విషయాలనే కోరుకుంటారు.

కీర్తన 31:19 ప్రకారం దేవుడు తన యందు భయభక్తులు గల వారి నిమిత్తము గొప్ప మేలు ప్రతిఫలంగా దాచి ఉంచాడు. తగిన కాలమందు దానిని వారికి అనుగ్రహిస్తాడు. వారు ఆయనను స్తుతిస్తారు. అంతిమంగా దేవుని యందు భయభక్తులు గల వారు ఘనత పొందుతారు.

**దేవుని కృప** *వలన ప్రభావితం చేయబడిన యూదా రాజైన* **అబీయాము** *జీవితం. 1రాజులు 15:5. దావీదు నిమిత్తము అతని తరువాత అతని కుమారుని నిలుపుటకు మరియు ఎరుషలేమును స్థిరపరచుటకు అతని దేవుడైన యెహోవా ఏరుషలేమునకు రాజుగా అతనిని ఉండనిచ్చెను. దేవుడు దావీదు వంశంతో చేసిన నిబంధనను ఎన్నటికీ నశింపచేయను అని బైబిల్ నందు వాగ్దానం చేశాడు. దేవుడు దావీదు యొక్క నమ్మకాన్ని బట్టి మరియు అతని భక్తిని బట్టి అతని తరువాత సంతానాన్ని వారు అవిధేయులైనప్పటికీ కూడా సహిస్తూ వారిని నడిపించాడు. అయితే దేవుని ప్రజలు ఆయనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయడం ఎన్నటికీ వారికి క్షేమం కాదు. దేవుని కృపను పొందిన ఆయన ప్రజలు, ఆయనను సేవించే ఆయన భక్తులు కృపలో నిలిచిన వారై దేవుని సంతోష పరచాలి. దేవుడు మనుషులను ప్రేమిస్తున్నా ప్రేమకు, మనుష్యుల మీద ఆయన చూపిస్తున్న దయకు కృప అనే పదం సూచనగా ఉంది.*

**దేవుని కృపను గూర్చిన విషయాలు** *: (1) మన రక్షణ దేవుని కృపా వరం. మనము దేవుని నమ్మడం ద్వారా ఆయన కృప వలన రక్షణ పొందాము. రక్షణ పొందడానికి ఏసుక్రీస్తును నమ్మడం అనే షరతును దేవుడు విధించాడు. నమ్మడం అంటే కేవలం నోటితో ఒప్పుకోవటం కాదు. క్రీస్తును ప్రభువుగా మరియు రక్షకుడుగా హృదయముతో అంగీకరించాలి. వ్యక్తిగతంగా నమ్మాలి. దృఢంగా నమ్మాలి. ఏమాత్రం సందేహం ఉండకూడదు. దేవునిపై ఆధారపడాలి. దేవునికి లోబడి జీవించాలి. దేవుని ప్రేమించాలి. ఆయన నీతి మార్గంలో జీవించాలి. దేవునికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. దేవుని అధికారానికి లోబడి జీవించాలి. భక్తి విశ్వాస్యతలు కలిగి దేవుణ్ణి సేవించాలి. దేవునితో నిరంతర సహవాసం చేయాలి. క్రీస్తుకు మన ఇష్టాలను సంపూర్ణంగా అంకితం చేసుకోవాలి. కృతజ్ఞతాస్తుతులతో ఆయనను వెంబడించాలి. మొదటి మానవుడైన ఆదాము లోకంలోనికి పాపాన్ని మరియు మరణాన్ని తీసుకువచ్చాడు. ప్రభువైన యేసుక్రీస్తు కృపను మరియు జీవాన్ని తీసుకొచ్చాడు. రోమా 5:15.*

*(2) పాత నిబంధనలో దేవుడు తనను కృప కనికరములు గల వానిగా వెల్లడి చేసుకున్నాడు. తన ప్రజల పట్ల ప్రేమను చూపించాడు. అయితే దేవుని ప్రేమను పొందడానికి ఆ ప్రజలు యోగ్యులు కారు. విధేయులు, తిరుగుబాటుదారులు, అవిశ్వాసులు. అయినప్పటికీ దేవుడు తన ప్రేమను కనికరమును వారికి అనుగ్రహించాడు. క్రొత్త నిబంధనలో కూడా ఇది విశ్వాసులకు వర్తిస్తుంది. క్రొత్త నిబంధనలోని భక్తులతో దేవుడు వ్యవహరించిన విధానంలో కూడా ఇది కనుగొనగలము. ఇది విశ్వాసులకు క్రీస్తు ద్వారా పరిశుద్ధాత్మ ఇచ్చిన దేవుని సన్నిధి, ఆయన ప్రేమ. దేవుని చిత్తాన్ని జరిగించడానికి పరిశుద్ధాత్ముడు విశ్వాసులలో ఆశను, శక్తిని కలిగించి, కనికరాన్ని, క్షమాపణను  పుట్టిస్తాడు. యోహాను 3:16. 1కొరింథీ 15:10.* ***క్రైస్తవ జీవితం యొక్క ప్రతి కదలికా మొదటి నుండి చివరి వరకు ఈ కృప పైనే ఆధారపడి ఉంటుంది.*** *దేవుడు అవిశ్వాసులు అయినవారికి సైతం ప్రభువైన యేసుక్రీస్తు నందు నమ్మిక ఉంచేలా  కృపను అనుగ్రహించాడు. 1కొరింథీ 1:4. తన విశ్వాసం లేని వారికి దేవుడు కృపను అనుగ్రహిస్తున్నాడు. పాపము నుండి స్వతంత్రం పొందాలని, దైవ చిత్తము కోరడానికి, దానిని జరిగించడానికి, ప్రార్థించడానికి, క్రీస్తులో ఎదగడానికి, క్రీస్తు కొరకు సాక్ష్యం ఇవ్వడానికి దేవుడు తన కృపను అనుగ్రహిస్తున్నాడు. రోమా 6:20, పిలిప్పీ 2:13, జెకర్యా 12:10, 2పేతురు 3:18, అపో.కా 4:33, 11:23.*

*(3) దేవుని కృపను ఆశించాలి, శ్రద్ధగా వెదకాలి. హెబ్రీ 4:16. కృపను పొందడానికి కొన్ని మార్గాలు ఉన్నాయి. అవి ఏమిటంటే, (a) పరిశుద్ధ లేఖనాలను చదవడం, వాటికి లోబడడం, యోహాను 15:1-11, (b) సువార్త ప్రకటించడం, సువార్తను వినడం, లూకా 24:47. (c) ప్రార్థించడం, ఉపవాసం చేయడం, మత్తయి 4:2, (d) క్రీస్తును ఆరాధించడం, కోలస్సి 3:16.*

క్రొత్త నిబంధన విశ్వాసి యొక్క రక్షణ క్రీస్తు జీవితం పైన, ఆయన పునరుద్ధానం పైన ఆధారపడి ఉంది. దీని మూలంగానే విశ్వాసి క్షమాపణ పొందాడు. దేవునితో సమాధాన పడ్డాడు. విశ్వాసి సజీవమైన విశ్వాసం వలన, సజీవుడైన క్రీస్తులో విలీనం కావడం వలన రక్షణ పొందుతూ ఉంటాడు. మనం పాపులమై యున్నప్పుడే దేవుడు మనలను ప్రేమించి తన కుమారుడైన యేసు క్రీస్తును ఈలోకానికి పంపించాడు. కాబట్టి ఎంత గొప్ప దేవుని కృప పొందిన వారు, దేవుని కృపలో నిలిచిన వారు ధన్యులు. దేవుని కృపను వ్యర్థం చేసుకోకూడదని క్రొత్త నిబంధన పౌలు భక్తుడు వ్రాశాడు. మనలను రక్షించాలని జగత్తు పునాది వేయబడక మునుపే దేవుడు చేసిన నిర్ణయం. ఎఫెసీ 1:4. నమ్మిన వారందర్నీ రక్షించాలి అనేది దేవుని ఉద్దేశం. అందుకే పాపులై ఉన్న మనుషులకు దేవుడు కృప ద్వారా అవకాశాన్ని ఇచ్చాడు.

కాబట్టి కృపా కాలంలో జీవిస్తున్నా విశ్వాసులు అయిన వారందరూ దేవుని సంతోషపెట్టాలనే ఏకైక కోరిక కలిగి ఉండాలి. అదెలా అంటే, ప్రేమించటం ద్వారా, భక్తి గా జీవించడం ద్వారా, స్తుతించడం ద్వారా, పవిత్ర జీవితం ద్వారా, సజీవ యాగం సాధ్యమవుతుంది. రోమా 12:1. మనం లోకంలో ఉన్న పద్ధతులను అనుసరించకుడదు. ఎందుకంటే ప్రస్తుతం లోకం యొక్క విధానం చెడ్డది, సాతాను పరిపాలన క్రింద ఉన్నదని మనం గుర్తించాలి. 1యోహాను 5:19, యోహాను 12:31, అపో. కా. 2:40, గలతి 1:4. మనం దుర్నీతిని ద్వేషించాలి, నీతిని ప్రేమించాలి. అనేక రూపాల్లో వ్యక్తమయ్యే ప్రాపంచిక చెడ్డ విధానాలను విసర్జించాలి. ప్రాపంచిక ధర్మం అనేక రూపాలలో అనగా లోభత్వం, స్వార్థం, అసూయ, దుర్భాషలాడటం, భక్తి హీనమైన వినోదం మొదలైన విషయాలు ఉన్నాయి. దేవుని వాక్యాన్ని చదివి ధ్యానించటం ద్వారా మన ఆలోచనలు దేవుని ఆలోచనలకు అనుకూలంగా ఉండేలా చూసుకోవాలి. 1కొరింథీ 2:16. అంతేగాకుండా లోకంలోని చెడుతనాన్ని ఎదిరించడానికి పరిశుద్ధాత్మ ప్రసాదించే శక్తి సామర్థ్యాలు మనకు లభిస్తాయి. పిలిప్పీ 2:13. మన ఆలోచనలు తలంపులు మరియు లక్ష్యాలను ఈ లోకంచే  నిర్ణయించబడక, పరసంభంధమైన నిత్యత్వం వలన నిర్ధారితం కావాలి.

క్రొత్త నిబంధనలో ఉన్నవారు దేవుని కృపలో నుండి తొలగి పోకుండా, పాపం చేయకుండా తగినన్ని హెచ్చరికలను పాతనిబంధనలోని సంఘటనల ద్వారా మరియు ప్రజల జీవితాల ద్వారా దేవుడు ఇస్తున్నాడు. పాతనిబంధనలోని దేవుని ప్రజల ఎడల ఆయన తీర్పును గూర్చిన చరిత్ర అంతా లేఖనాలలో గ్రంథస్థం చెయ్యబడింది. ఆనాడు దేవుని విషయంలో పలుమార్లు తప్పిపోయిన ప్రజల వలే కాకుండా, స్థిరమైన విశ్వాసాన్ని కలిగి ఉండాలని దేవుడు కోరుతున్నాడు. దేవుడు అనుగ్రహించిన కృపలో నుండి తొలగి పోవడం భయంకరమైన దుస్థితికి, దేవుని తీర్పుకు దారితీస్తుంది. మెల్లమెల్లగా మనలో చోరబడుతూ, దేవుని కృప నుండి మనల్ని వేరు చేస్తూ ఉండే లోక సంబంధమైన ప్రాపంచిక సంగతుల విషయంలో జాగ్రత్త పడాలి. క్రీస్తు దయచేసి నా రక్షణ విషయంలో ఎదుగుతూ, క్రీస్తు వలన పొందిన రక్షణ ద్వారా ప్రతి సత్కార్యములో సఫలమవుతు, దేవుని కృప విషయమై అభివృద్ధి పొందుతూ, దైవిక జ్ఞానంలో వృద్ధి పొందుతూ, అన్ని విషయాలలో ప్రభువును సంతోషపెట్టేలా ఆయనకు తగినట్లుగా నడుచుకోగలము. ప్రతి శోధనను మనము తప్పించుకోగలం. ప్రతి విధమైన శోధనను సహించగలం, దాని నుండి తప్పించుకోగలం. కొలస్సి 1:10-12. ఆనందముతో కూడిన పూర్ణమైన ఓర్పును, దీర్ఘశాంతమును కనపరచునట్లు ఆయన మహిమ శక్తిని బట్టి సంపూర్ణ బలములో బలపరచబడగలము.

**కొన్ని హెచ్చరికలు:** దేవుణ్ణి సంతోష పెట్టలేని వాటన్నిటి నుండి తమను తాము శుద్ధి చేసుకోవడానికి, ఇష్టపడకపోతే విశ్వాసము నుండి పూర్తిగా తొలగిపోయే ప్రమాదం ఉందని శరీరానుసార క్రైస్తవులు గుర్తించాలి. రోమా 6:14-16. గత కాలంలో దేవుని ప్రజలు చేసిన పాపాలకు ప్రతిగా దేవుడు వారిని శిక్షించిన విషాదకరమైన సంఘటనలను హెచ్చరికలుగా స్వీకరించాలి. 1కొరింథీ 10:5-12. ఒకవైపు ప్రభువు కార్యాలలోను మరొకవైపు సాతాను కార్యాలలోను పాలు పొందడం అసాధ్యమని వీరు గ్రహించాలి. మత్తయి 6:24.

## 2. యూదా రాజుల జీవితముల నుండి ఇతరులకు బోధించే విషయాలు.

***యూదా రాజు రెహబాము జీవితము నుండి ఇతరులకు బోధించే విషయాలు. 1రాజులు 14:21-22***

*రెహబాము నలువదియొక సంవత్సరముల వాడు అయినప్పుడు ఏల నారంభించెను. 14:22. రెహబాము పరిపాలనలోని యూదా గోత్రం ఇశ్రాయేలు 10 గోత్రాల కంటే కొంచెం మెరుగైన ప్రవర్తన కనబరిచింది. వారు కూడా దేవుని నిర్లక్ష్యం చేసి భయంకరమైన పాపం చేశారు. యూదా వారి భ్రష్టత్వం వలన అనేక విధాలైన నీతిమాలిన పాపాలను వారు చేశారు. 14:24-26. దేవుని ప్రజలు వేరు వేరు రాజ్యాల కార్యాలను అంగీకరించినందుకు దైవభీతి లేని రాజ్యాల చేత ఓడిపోయారు.*

*** ఈ లోకాన్ని అనుసరించె విశ్వాసులకు ఈ తీర్పు సూత్రాన్ని ఏసుక్రీస్తు స్పష్టంగా చెప్పాడు. మత్తయి 5:13. ఒక పదార్థానికి రుచి ఇవ్వడానికి మరియు అది కుళ్ళిపోకుండా భద్రపరచడానికి ఉప్పు ఎంతో విలువైనది. కాబట్టి విశ్వాసులు సంఘంలో మరియు ప్రపంచంలో దైవభక్తికి తార్కాణాలుగా ఉంటూ సమాజంలో స్పష్టంగా కనిపిస్తున్న నైతిక పతనాన్ని మరియు దుర్నీతిని అడ్డగించాలి.*

*** సంఘాలు పరిశుద్ధాత్మ శక్తిని ఆర్పివేసి ప్రపంచంలో ఇప్పుడు ప్రబలి ఉన్న అనేక పాపాలను ఆపలేక నులివెచ్చగా మారిపోతే దేవుడు వాటిని ఉమ్మి వేస్తాడు. దాని ఫలితంగా నులివెచ్చగా ఉండేవారు వారి కుటుంబాలతో సహా దైవ భక్తి లేని సమాజం వల్ల నాశనం చేయబడతారు.*

*** దేవుని పట్ల విధేయతను చూపుతూ, సాత్వికులుగా జీవించే వారు ఆయనలో పరిశుద్ధతను కనుగొంటారు మరియు సురక్షితంగా జీవించగలుగుతారు. వారు తమ మార్గాన్ని పూర్తిగా దేవునికి అప్పగించుకుంటారు. దేవుడు వారి కార్యాలను సఫలం చేస్తాడు.*

** దేవుని ప్రజలు ఆయనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయడం ఎన్నటికీ మంచిది కాదు. దేవుని కృప వలన పాపపు బంధ కాల నుండి విడుదల పొంది, కపటం లేకుండా దేవుని సంతోష పరచడానికి, ఆయనను మహిమ పరచటానికి ఎవరైతే దృఢసంకల్పంతో ప్రయత్నిస్తారో, వారే దేవుని యెడల ప్రేమ కలిగిన వారు.

** దేవుని హృదయ స్వభావాన్ని అనగా ఆయన నీతిని ప్రేమిస్తూ ఆయన రాజ్యమును వెదకటం వలన మనం దేవునికి ఇష్టముగా జీవించగలుగుతాము.

** దేవుడు మన యజమానియై యున్నాడు కాబట్టి ఆయనను మనం ప్రేమించాలి. మన పూర్ణహృదయముతో ఆయనను ప్రేమించాలి.

** సంపూర్ణముగా యజమానుని పరిచర్యలో ఉన్నవారే ఆయన ప్రేమకు బానిసలు. వారి దృష్టి అంతయు యజమాని మీదనే ఉంటుంది. యజమానుని గురించిన శ్రద్ధ వారు కలిగి ఉంటారు. వారి చెవులు ఆయన మాట కొరకు కనిపెట్టి శ్రద్ధగా వింటాయి. వారి మనస్సు ఆయనను సేవించుటకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది. వారి చేతులు ఆయన చెప్పిన పనులు చేయడానికి సిద్ధంగా ఉంటాయి. వారి కాళ్లు ఆయన మార్గాలలో పరిగెత్తడానికి చురుకుగా ఉంటాయి. యజమానుని పాదములయొద్ద కూర్చుని ఆయన ముఖమును చూస్తూ, ఆయన స్వరమును విని వారు ఆనందిస్తారు.

** దేవుని ప్రేమించేవారు ఆయనను ఘన పరుస్తారు. దేవుని పిలుపు మేరకు ఆయన చిత్తము చొప్పున చేయడానికి వారు సిద్ధంగా ఉంటారు. దేవుని ప్రేమించేవారు ఆయన నామమును స్తుతిస్తారు. మన అనుదిన జీవితంలో ఇటువంటి ప్రేమ బాంధవ్యము దేవునితో కలిగి జీవించాలి.

** ఈ లోక ప్రజలు ఆయన పరిశుద్ధతను వెదకడం లేదు గనుక వారు ఆయనను ప్రేమించలేరు. దేవుని మహిమ సౌందర్యమును వారు చూడలేరు.

** దేవుని పరిశుద్ధ వాక్యం వారి హృదయంలో లేదు. అట్టివారు ఘనులైనా, సామాన్యులైనా దేవుని మార్గంలో నుండి తొలగి పోతారు.

**యూదా రాజు అబీయాము జీవిత వివరణ మరియు దేవుని ఉద్దేశం. 1 రాజులు 15:3**

అతని హృదయము యదార్ధముగా ఉండలేదు. 1రాజులు 15:3. ఈ వాక్యం విగ్రహారాధన అనే పాపంలో ఉన్న వ్యక్తికి చక్కగా సరిపోతుంది.

** దావీదు ఎప్పుడూ ఇతర దేవతల వైపు తిరగలేదు గనుక అతని హృదయం యదార్థమైనది అని చెప్పబడింది. స్థిరమైన హృదయం కలిగి ఉండడం అంటే కేవలం నైతిక యదార్థత కలిగి ఉండాలని కాదు. దేవునితోను, ఆయన వాక్యముతోను సంబంధము కలిగి, అనుదినము ఆయనను యదార్ధంగా సేవించటం ప్రాముఖ్యమైనది.

** నీతి నిమిత్తం దేవుని వాక్యానుసారంగా జీవించేవారు తాత్కాలికంగా శ్రమలు అనుభవిస్తారు. దేవుని రాజ్య దీవెనలు పొందాలంటే మనం కొన్ని పనులు చేయాలి. వాటిలో యదార్ధంగా దేవునియందు హృదయాన్ని కలిగి జీవించటం తప్పనిసరి.

** పాప మరణముల నుండి తప్పించగల నియమము ఒకటి కలదు. అది యేసుక్రీస్తునందున్న జీవం యొక్క నియమము. ఆ నియమమునకు అప్పగించుకున్న వారికి పాపము యొక్క బానిసత్వం నుండి విడుదల కలుగుతుంది. ఈవిధంగా చేయని వారికి పాప నియమము లోనే నిలిచి ఉండి, నిత్యముగా భయంకరముగా పాప శిక్షను అనుభవించవలసిన పరిస్థితి కలుగుతుంది. పాప పశ్చాత్తాపము క్షమాపణకు ద్వారము తెరచి రక్షణను తెస్తుంది. పశ్చాత్తపడిన ప్రతి పాపి ఆయనను నమ్మి విశ్వసించుట అతనికి నిత్యమైన ధన్యత. విశ్వసించని, విధేయత చూపని, పశ్చాత్తాపపడని ప్రతి పాపి యొక్క సాకులు కొట్టుకుని పోతాయి.

** పశ్చాత్తాపపడిన ప్రతి వారిని ఆయన నీతిమంతులుగా మారుస్తాడు. పాపము విషయమై దేవుడు చూచి చూడనట్లు ఉంటాడని ఏ ఒక్కరూ తలంచకూడదు.

**యూదా రాజు ఆసా జీవిత వివరణ మరియు దేవుని ఉద్దేశం. 1రాజులు 15:9**

ఆసా రాజ్య పరిపాలన దేవునికి నమ్మకమైనదని మరియు అతడు మంచి రాజు అని వ్రాయబడింది. అయినప్పటికీ అతడు తరువాతి సంవత్సరాలలో దేవుని పూర్తిగా అనుసరించలేకపోయాడు. ప్రజలు దైవభక్తి లేని తమ విధానాలను విడిచిపెట్టి కనానీయుల దుర్మార్గపు అలవాట్లనుండి తిరిగేలా ప్రజలను నడిపించడం అతని పరిపాలనలో ప్రాముఖ్యమైన గుర్తింపు పొందింది.

** దేవునికి కోపాన్ని కలిగించే అలవాట్లనుండి మరియు ఆయన వాక్యాన్ని విడిచిపెట్టే పద్ధతుల నుండి తిరగడమే నిజమైన ఉజ్జీవం.

** క్రొత్త నిబంధన విశ్వాసులు పరలోక తండ్రి చిత్తాన్ని జరిగించినప్పుడు మాత్రమే పరలోకంలో ప్రవేశిస్తారు. అందుకోసం లోక సంబంధమైన పద్ధతులన్నీ విడిచిపెట్టాలి. వాటి వైపు నుండి దేవుని వైపుగా హృదయాన్ని పూర్తిగా తిప్పుకోవాలి.

** పరలోకంలో విశ్వాసుల స్థానం దేవుని దర్శనం పట్ల వారి వైఖరిని బట్టి మరియు దానిని వారు బోధించి, అనుసరించే జీవితాన్ని బట్టి నిర్ణయించబడుతుంది. దీని విషయంలో మన నమ్మకమే పరలోకంలో మన మహిమను మరియు ఘనతను నిర్ణయిస్తుంది.

** ధర్మశాస్త్రం నెరవేర్చడానికి మొదలు పెట్టడానికి ముందు క్రీస్తులో విశ్వాసం ఉంచాలి. ఆయనలో విశ్వాసం ద్వారా దేవుడు మనకి తండ్రి అవుతాడు. ఒక తండ్రిగా ఆయనతో మనకు గల సంబంధాన్ని బట్టి విశ్వాసులు ఆయనకు విధేయత చూపాలి.

** క్రీస్తులో విశ్వాసం ద్వారా మరియు దేవుని కృప ద్వారా మనలో నివసించే పరిశుద్ధాత్మ వలన విశ్వాసులు ధర్మశాస్త్రాన్ని నెరవేర్చడానికి శక్తిని పొందుతారు. దేవుని వాక్యము విని దాని ప్రకారము జరిగించు వాని ఇల్లు బండమీద కట్టబడి, స్థిరమైన పునాది వేయబడినదిగా ఉంటుంది.

** మన ఆధ్యాత్మిక జీవితంలో మన హృదయాన్ని జీవముగల దేవుని వైపు నుండి తొలగి పోకుండా అనునిత్యము భద్రపరుచుకోవాలి. పరిశీలించుకోవాలి. ప్రభువు కృపకు అప్పగించు కోవాలి. పరిశుద్ధాత్మ దేవుని సహాయం పొందాలి.

** విశ్వాసుల ఆధ్యాత్మిక జీవితం శక్తివంతంగా ఉండాలంటే, కన్నీటి ప్రార్థన అనుభవం తప్పనిసరిగా ఉండాలి. అయితే భారము కలిగిన హృదయము, హృదయ ఆక్రందన అనునవే విజ్ఞాపన ప్రార్థన సారం. ఈ లోకం నరకం వైపు పరుగులు తీస్తుండగా చూస్తూ మౌనంగా ఉండడం ఒక గొప్ప ఆత్మీయ నేరం. ఈ లోకము పాపములను బాధలో నువ్వు ఉండగా కన్నీరు కార్చక, హృదయములో భారము లేకుండా సాధారణ ధోరణిలో ప్రార్థించడం గొప్ప ఆత్మీయ నేరమే. హృదయము బద్దలైన వారి కొరకు, పాపం ద్వారా నాశనంలో ఉన్న వారి కొరకు కనికరం కలిగి ఉండటం క్రీస్తు లాంటి హృదయాన్ని కలిగి ఉండటమే. ఏడ్చే వారితో ఏడవడము అనగా నీవు క్రీస్తు లాంటి హృదయాన్ని కలిగి ఉండడమే. రోమా 12:15.

** పాత నిబంధనలో భక్తులైన మోషే మరియు ఇశ్రాయేలు ప్రజలు లోని కొందరు తమ ప్రజల పాపముల నిమిత్తము విలపించారు. సంఖ్యా 25:6. దేవుని ప్రజల కొరకు తాను ఎలా విలపిస్తూ ఉపవాసంతో ప్రార్థించాడు దావీదు సాక్ష్యమిచ్చాడు. కీర్తన 69:10. యెషయా తన ప్రజల అవసరాల నిమిత్తం విలపించాడు. యెషయా 16:9.

## 9. ఈ బైబిల్ ద్వారా నేను నేర్చుకున్న విషయాలు

*ఈ బైబిల్ స్టడీ ద్వారా ఈ క్రింది విషయాలను నేను తెలుసుకోగలిగాను.*

*(1).మొదటి మరియు రెండవ రాజుల గ్రంథములు, 1 మరియు 2 వ సమూయేలు గ్రంథాలలోని చరిత్రను కొనసాగిస్తున్నాయి. ఈ నాలుగు గ్రంధాలు ఇశ్రాయేలు మరియు యూదా రాజులలో ప్రత్యేకంగా ఎంపిక చేసిన రాజుల సంపూర్ణ చరిత్రను వివరిస్తున్నాయి.*

*(2).మొదటి మరియు రెండవ రాజుల గ్రంథాలు సొలొమోను కాలం నుండి బబులోను చెరవరకు కాలక్రమానుసారంగా నాలుగు శతాబ్దాల చరిత్రను వివరిస్తున్నాయి.*

*(3).సొలొమోను 40 సంవత్సరాల రాజ్యపరిపాలన మొదలుకొని రాజ్యం చీలి పోయిన తర్వాత సుమారు మొదటి 80 సంవత్సరములు అంటే దాదాపు 120 సంవత్సరాల చరిత్రను మొదటి రాజుల గ్రంథమే వివరిస్తున్నది.*

*(4).హిబ్రూ పాత నిబంధనలో మొదటి మరియు రెండవ రాజుల గ్రంథాలు ఒకే గ్రంథంగా ఉన్నాయి. కాబట్టి ఈ రెండు గ్రంథాల రచయిత ఒక్కరే. గ్రంథకర్త పేరు చెప్పకపోయినా, దేవుని ప్రేరణతో ఇశ్రాయేలు, యూదా రాజుల పరిపాలనను వివరించిన చరిత్రకారుడు అని స్పష్టంగా తెలుస్తుంది.*

*(5).రాజ్యం ఎందుకు చీలిపోయిందో, ఇశ్రాయేలు రాజ్యం ఎందుకు పతనం అయ్యిందో, దావీదు రాజ్యం మరియు ఎరుషలేము ఎందుకు పతనమయ్యాయో, బబులోను చెరలోనున్న హెబ్రీయులు అర్థం చేసుకునేలా వారి చరిత్రను అందించడానికి మొదటి మరియు రెండవ రాజుల గ్రంథాలను రాశారు.*

**ఇశ్రాయేలు మరియు యూదా రాజులు గాక జాతి మొత్తం బహిరంగంగా చేసిన విగ్రహారాధన మరియు అవినీతి కార్యాల ఫలితంగా ఆ రాజ్యం చీలి పోయిందని, పతనం అయ్యిందని రచయిత చెబుతున్నాడు.** *ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకున్న రచయిత ప్రతి ఒక్క రాజుకు దేవునిలో మరియు ఆయన నిబంధనలో గల నమ్మకాన్ని, అపనమ్మకాన్ని బట్టి వారి విజయాలను మరియు అపజయాలను బేరీజు వేస్తున్నాడు. ఒక రాజు రాజకీయంగా, ఆర్థికంగా ఎలాంటి విజయాన్ని సాధించినా నిబంధనను అనుసరించి కాకపోతే అతడు పరాజయం పొందుతాడనే తీర్పునే పొందుతాడు.*

*(6).చెరలో నున్నవారు విగ్రహారాధనను శాశ్వతంగా మానివేసి, దేవుని వైపు తిరిగి భావితరాలకు దేవుని ఆజ్ఞలను అనుసరించాలనే ఈ ప్రవచనాత్మక అవగాహన ఇవ్వడం జరిగింది. మొదటి రాజుల గ్రంధాన్ని రెండు ముఖ్య భాగాలుగా విభజించారు.*

*A. మొదటి భాగం, సొలోమోను రాజ్యపరిపాలనను వివరిస్తుంది. సొలోమోను ఏ పరిస్థితులలో రాజయ్యాడో దానిని గూర్చి. రాజ్యాన్ని పరిపాలించడానికి జ్ఞానం దయచేయమని దేవుని అడగడాన్ని ఈ ప్రారంభ అధ్యాయాలు వివరిస్తున్నాయి. తర్వాత ఏడు అధ్యాయాలు సొలోమోను జ్ఞానంలో అభివృద్ధి చెందడం, అభివృద్ధిలోనూ, శాంతి సమాధానాలలోనూ, అధికారం లోనూ, ప్రసిద్ధి చెందడం.ఇశ్రాయేలీయుల స్థితిని కూడా వివరిస్తున్నాయి. ఇదంతా సొలోమోను పరిపాలనలోని మొదటి 20 సంవత్సరాల లోనే జరిగింది. ఈ కాలంలోనే సొలోమోను ఎరుషలేములో దేవాలయాన్ని నిర్మించి దానిని ప్రతిష్టించాడు. 11వ అధ్యాయము సొలోమోను పరిపాలనలో రెండో భాగం లోని 20 సంవత్సరాల పరిపాలన అంటే తన ఇష్టానుసారంగా ప్రవర్తించడం, విగ్రహారాధన పాటించటం, జాతి యొక్క మౌలిక పునాదులను భంగ పరచటంను గూర్చి వివరిస్తున్నది.*

B. రెండవ భాగంలో, సొలోమోను కుమారుడైన రెహబాము పరిపాలనలో రాజ్యం చీలిపోవడం, ఆ తరువాత విడివిడిగా రాజులైన వారి కాలంలో రెండు రాజ్యాల 80 సంవత్సరాల రాజకీయ మరియు ఆధ్యాత్మిక పతనాన్ని వివరిస్తున్నది.

గ్రంథంలోని ఈ సగభాగంలో దక్షిణ రాజ్యంలో రాజులైన రెహబాము, ఉత్తర రాజ్యంలో యరొబాము, ఆహాబు, దుర్మార్గులైన అతని భార్య యెజెబెలు, ప్రవక్త అయిన ఏలీయాలు ప్రముఖ వ్యక్తులు. మొదటి రాజుల గ్రంథంలో నాలుగు ముఖ్యాంశాలు ఉన్నాయి.

**1) ఇశ్రాయేలు మరియు యూదా రాజులకు ప్రవక్తలను దేవుని ప్రతినిధులుగా, దేవుని పక్షంగా మాట్లాడేవారిని గాను చూపుతున్నది.**

**2) రాజుల చరిత్రలో ప్రవచనం మరియు దాని నెరవేర్పు ప్రముఖ పాత్ర వహించాయి.**

**3) ప్రసిద్ధి చెందిన బైబిల్ సంఘటనలు ఇందులో ఉన్నాయి. ఉదాహరణకు సొలోమోను జ్ఞానం మరియు దేవాలయాన్ని ప్రతిష్టించడం, ఏలీయా సేవా పరిచర్య మరిముఖ్యంగా కర్మెలు పర్వతం మీద అతడు బయలు దేవత ఆరాధనా విధానం ఎదుర్కోవటం.**

**4) ఇశ్రాయేలు మరియు యూదా రాజులను గూర్చి విస్తారమైన వివరాలు ఉన్నాయి. కొన్నిసార్లు వాటిని సమన్వయం చేయడం కష్టం. అయినా ఇద్దరి పరిపాలనలో ఒకదానితో మరొకటి కలసిపోయే సంభవనీయతలు, రాజకుమారులు తమ తండ్రులతో కలసి చేసిన పరిపాలనలు, ఒక రాజు పరిపాలన ప్రారంభ కాలాన్ని నిర్ణయించడంలో ఉపయోగించిన విధానాలను బట్టి గుర్తించటం ద్వారా అనేక సమస్యలు సంతృప్తికరంగానే పరిష్కారమయ్యాయి.**

ఏసుక్రీస్తు మాట్లాడుతూ ఇదిగో సొలోమోను కంటే గొప్ప వాడు ఇక్కడ ఉన్నాడు (మత్తయి 12:42) అనడం ద్వారా తన జీవిత ప్రాధాన్యత మరియు తన రాజ్యం సొలోమోను అతని రాజ్య పాలనను, జ్ఞానాన్ని, అధికారాన్ని, ఘనతను, శోభను మించి ఉన్నాయని తన తరం వారికి ప్రకటించాడని క్రొత్తనిబంధన వివరిస్తున్నది. అంతేగాక సొలోమోను కట్టించిన దేవాలయ ప్రతిష్ట సమయంలో ఆ దేవాలయంలో నిండిన దేవుని మహిమ తండ్రి యొక్క అద్వితీయ కుమారుడైన యేసులో మానవ జాతితో నివసించడానికి వచ్చింది. యోహాను 1:14.

(7).ఆదికాండంలో ప్రారంభమైన ఇశ్రాయేలు కథ వృత్తాంతం వారి రాజకీయ స్వాతంత్ర్యాన్ని, బబులోనులో వారు అంతమొందించిన దశ వరకు రాజుల గ్రంథాలలో ఉంది. సమూయేలు గ్రంథము నుండి రాజుల గ్రంథాలను వేరు చేయడం, రాజుల గ్రంథాన్ని రెండుగా విభజించడం మూలంలో లేదు. మొత్తం నాలుగు పుస్తకాలు కలిసి ఉన్నాయి.

(8). ఈ పుస్తకాల్లో చివరి ఘట్టం యహోయాకీను రాజు బబులోను చెర నుండి విడుదల గురించినది. కనుక ఈ గ్రంథాలు ఆ కాలం తర్వాతనే రాయబడ్డాయి అని అర్థమవుతుంది. యోషీయా కాలం నాటికి మొదటి గ్రంథం ఉన్నదన్న వాదనను బట్టి ఒకవేళ ప్రారంభ కాలంలోనే ముఖ్య భాగాలు రాసి ఉంటారని తలంచవచ్చు. గ్రంథకర్తలు ఎవరో తెలియదు.

(9).ద్వితీయోపదేశకాండము లోని సిద్ధాంతాలు, సూత్రాలు చరిత్రలో ఏ విధంగా ఆచరణ లోనికి వచ్చాయో ఈ గ్రంథంలో కనిపిస్తుంది. అందువల్ల ద్వితీయోపదేశకాండము గ్రంథకర్త రాజుల గ్రంథాలను కూడా రాశాడని కొందరి అభిప్రాయం. అయితే ద్వితీయోపదేశకాండము లోని సూత్రాలు రాజుల గ్రంథాల్లో ఖచ్చితంగా సరిపోవడం లేదు. రాజుల గ్రంథాల్లోని చరిత్రలో రాజుల పాలన ఒక దాని తర్వాత ఒకటిగా రాశారు.

(10). రాజుల గ్రంథాల్లో యూదా పతనానికి, చెరకు బైబిల్ జవాబు ఉంది. ముఖ్యంగా వీటిని ఇర్మియ, విలాపవాక్యములు గ్రంథాలతో సరిపోల్చి చూడాలి. తన ప్రజల రాజకీయ జీవనంలో దేవుని జోక్యాన్ని చిత్రీకరించటం ఇందులోని ముఖ్య ఉద్దేశం. మానవ స్వకీయ చిత్తానికి మరియు దేవుని చిత్తానికి ఉన్న సమతూకాన్ని ఈ గ్రంథాలు ఎత్తి చూపుతున్నాయి. మానవుల నిర్ణయాలు ఎలా ఉన్నప్పటికీ, దేవుని సంకల్పములు సిద్ధిస్తాయని గుణపాఠాన్ని నేర్పిస్తుంది. దేవుని పట్ల విశ్వాసము మరియు విధేయత కలిగి జీవించమని రాజుల గ్రంథాలు హెచ్చరిస్తున్నాయి. దేవుడు ఇశ్రాయేలునకు మరియు యూదాకు తీర్పు తీర్చి చెరకు పంపించటం రాజుల మత భ్రష్టత్వం వల్ల సంభవించినది అని ఈ గ్రంథాలు వివరించాయి. దేవుడు దావీదుకు ఇచ్చిన వాగ్దానాన్ని బట్టి భవిష్యత్తును గూర్చిన నిరీక్షణ సూచనలు ఉన్నాయి. దేవాలయం ధ్వంసం అయి పోయినప్పటికీ ప్రార్థన చేయటం కొనసాగింది. ఎందుకంటే దేవుడు ప్రార్థన వింటాడు. ప్రజలు పాపాన్ని విడిచి, నిజంగా వారు చేసిన పాపానికి దుఃఖ పడుతూ పశ్చాత్తాపం చెందితే దేవుడు తన ప్రజలను క్షమిస్తాడు అని సొలోమోను అర్థం చేసుకున్నాడు. నిబంధన మూలంగా ప్రజలపైకి శిక్ష వచ్చినప్పటికీ, వారు పశ్చాత్తాపపడి తమ దేశానికి తిరిగి వస్తారని వాగ్దానం కూడా ఉంది. 1రాజులు 8:22, 23. వీటి నిర్ణయ కాలం గురించి కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ, చారిత్రకంగా ఇవి చాలా యదార్థమైనవని పండితులు అభిప్రాయపడ్డారు. ఈ మధ్య కాలంలో జరిగిన అనేక త్రవ్వకాలు కూడా రాజుల కాలం గురించి సమాచారాన్ని అందజేస్తున్నాయి. సొలోమోను రాజ్యపరిపాలన తర్వాత పది ఉత్తర గోత్రాలు (ఇశ్రాయేలు ) రెండు దక్షిణ గోత్రాలు (యూదా, బెన్యామీను లో కొంత భాగం) గా రాజ్యం విభాగింపబడింది. 9వ శతాబ్దంలో ప్రధానంగా దమస్కు రాజ్యం, ఇశ్రాయేలీయుల మధ్య తీవ్రమైన, వినాశనకరమైన పోటీలు, సిరియాతో యుద్ధాలు జరిగాయి. అరమేయ - ఎఫ్రామియా యుద్ధాల అని పిలువబడిన ఇవి రెండవ యరొబాము విజయాలు. ఇశ్రాయేలుకు ఇది స్వర్ణయుగం లాంటి కాలం. అషూరుకు చెందిన మూడవ తుగ్లక్ పిలేసర్ దండయాత్రలలో విపరీతమైన నాశనం జరిగింది. క్రి. పు. 732 లో ఉత్తర రాజ్యం అషురీయులకు పన్ను చెల్లించే రాజ్యం అయింది.

# 10.అవగాహన ముగింపు.

పరిపాలన చేస్తున్న రాజులు మాత్రమే గాక, యావత్తు జాతి మొత్తం బహిరంగంగా చేసిన విగ్రహారాధన, అవినీతి కార్యాల ఫలితంగా రాజ్యం రెండుగా చీలిపోయింది. పరిపాలకులు భక్తిహీనులు, స్వార్ధ పరులు అయ్యారు. ప్రజలు చెడుకార్యాలు చేశారు. ఈ సత్యం మనం గుర్తించి, రాజుల మరియు ప్రజల జీవన విధానాలను, వారికి కలిగిన జయాలను, అపజయాలను మరియు వారు కోల్పోయిన ఆశీర్వాదాలను, పొందిన దీవెనలను చరిత్ర అంతటిలో గమనించగలము. రాజు గాని, ప్రజలు గాని ఎవరైనా సరే రాజకీయంగా, ఆర్ధికంగా ఎలాంటి విజయాలను సాధించినా, దేవునికి అయన నిబంధనకు అనుకూలంగా, నమ్మకంగా జీవించకపోతే పరాజయం పాలు కాకతప్పదు. చెరలో ఉన్నవారు విగ్రహారాధన మానివేసి, దేవుని వైపు తిరిగి, భావి తరాలలో దేవుని ఆజ్ఞలను అనుసరించాలని ఈ అవగాహన ఇవ్వడం జరిగింది. మనం ఈ లోక ప్రభావానికి లోను కాకుండా, లోకాన్ని ప్రేమించకుండా, దేవుని నిబంధనకు లోబడి జీవించాలి. మన జీవితాలలో క్రీస్తును ప్రభువని విశ్వసించి అయన ఆజ్ఞలను నమ్మకంగా పాటిస్తూ జీవించాలి. మనము అయన యందు నిలిచి యున్నామని లోకానికి ఎలా తెలుస్తుంది? మనం అయన ఆజ్ఞలు పాటించడం వలననే తెలుస్తుంది. లోకములో ఉన్నవాటిని అనగా శరీరాశ, నేత్రాశ జీవపు డంభములను ప్రేమిస్తే దేవుని ప్రేమ మనలో ఉండదు. అప్పుడు అయన శాసనములను అనుసరించకుండా స్వకీయ దురాశలు అనుసరించి జీవిస్తాము. పాపం చేయకుండా నిరంతరం నీతి క్రియలను చేయాలనే అంకిత భావం మరియు పట్టుదల గల జీవితం ద్వారా దేవుని సహవాసంలో మరింతగా ఎదగగలము. పాపం చేసే వారు సాతాను సంబంధులు అనే సత్యం నూతన నిబంధన వెల్లడిస్తుంది. 1యోహాను 3:7-10. మనలో పరిశుద్దాత్మ దేవుడు నివసిస్తున్నాడనే గ్రహింపు మనకు అవసమైయున్నది. యేసుక్రీస్తు జీవించిన విధంగా, అయన ఆదర్శ జీవితాన్ని అవలంబిస్తే మనము వర్ధిల్లగలము. 1యోహాను 5:19 ప్రకారం లోకమంతయు దుష్టునియందున్నదని మనం అర్ధం చేసుకోగలం. సాతాను ఈ లోకపు దేవుడు అని మనం గ్రహించాలి. అతడు దుష్టుడు. అతని అధికారం నేటి దుష్ట యుగాన్ని నియంత్రిస్తుంది. లూకా 13:16, 2కొరింథీ 4:4, గలతి 1:4, ఎపెసి 6:12., హెబ్రీ 2:4, మత్తయి 4:12.

పాపులైన ప్రజలు చెడుగు, క్రూరత్వం, అన్యాయం, దుష్టత్వంతో నిండి ఉన్న భక్తిహీనమైన ఈ లోకాన్ని దేవుడు ప్రత్యక్షంగా నియంత్రణ చేస్తున్నాడని లేఖనం బోధించడం లేదు. లోకంలో ఉన్న శ్రమ అంతటికి దేవుడు ఏవిధముగాను కారణం కాదు. అనగా ఆయన అలాగని కోరడం లేదు. లోకంలో జరుగుతున్న ప్రతి ఒక్కటి దేవుని సంపూర్ణ చిత్తం కాదు. మత్తయి 23:37 లూకా 13:34. ప్రస్తుతం లోకం దేవుని రాజ్యాధికారం కింద లేదని బైబిలు సూచిస్తుంది. అయితే లోకం సాతానుకు బానిసయై దేవునిపై తిరుగుబాటు చేస్తున్నది. దేవుడు నియమించిన ఆజ్ఞలను లోకం తృణీకరిస్తున్నది. ఈ స్థితిని బట్టి క్రీస్తు మరణించి (యోహాను 3:16) లోకాన్ని దేవునితో సమాధాన పరచడానికి వచ్చాడు. అయినప్పటికీ భక్తిహీనమైన ఈ లోకాన్ని దేవుడు తన స్వాధీనంలో ఉంచుకొన్నాడనే భావం కూడా ఉంది. దేవుడు సార్వభౌముడు కాబట్టి సమస్తము అయన అనుమతిని బట్టి ఆయన పర్యవేక్షణలో జరుగుతుంది. లేదా కొన్ని సార్లు అయన ప్రమేయం వలన, అయన సంకల్పాన్ని బట్టి నేరుగా సంభవిస్తాయి. ప్రస్తుత చరిత్రలో దేవుడు లోకంపై తన సర్వాధిపత్యాన్ని పరిమితం చేసుకున్నాడు. అయినప్పటికీ అది తాత్కాలికమే. అయన జ్ఞానం చేత నిర్ణయింపబడిన సమయంలో సమస్తమైన దుష్టత్వాన్ని, సాతానును అయన నాశనం చేస్తాడు. (ప్రకటన 19నుండి 20వ అధ్యాయము వరకు ). అప్పుడు మాత్రమే ఈ లోక రాజ్యం మన ప్రభువు రాజ్యం, మన క్రీస్తు రాజ్యం అవుతుంది. అయన నిరంతరం పరిపాలిస్తాడు. ప్రకటన 11:15.

సంపూర్ణ విధేయత చూపించలేని ఆనాటి రాజులు మరియు ప్రజలు దేవుడు వారి కొరకు కలిగియున్న సంకల్పాన్ని నెరవేర్చలేకపోయారు. ఈ సందర్భంగా రాజైన సౌలును మనం ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఇశ్రాయేలీయులను నడిపించుటకు దేవుడు ఎన్నుకొన్న మనుష్యుడు ఇతడు. సౌలు ఎప్పుడు రాజు కావాలని కోరుకొనలేదు. దేవుడే ఇతనిని రాజుగా చేశాడు. ఆ సమయంలో అతడు ఎంతో దీనునిగా జీవించాడు. 1 సమూయేలు 10:21, 9:21.

దేవుడు అతనిని ఎన్నుకునే సమయంలో ఎంతో విధేయుడిగా ఉన్నప్పటికీ ఆతరువాతి కాలంలో అవిధేయుడయ్యాడు. సౌలు తన దృష్టికి తానే గొప్పవానిగా భావించి గర్వించాడు. కాబట్టి దేవుడు అతని యొక్క అభిషేకమును అతని నుండి తీసివేశాడు. 1 సమూయేలు 15 వ అధ్యాయములో అమాలేకీయులకు సంబంధించిన వాటినన్నిటిని చంపమని దేవుడు ఆజ్ఞ ఇచ్చినప్పటికీ సౌలు కొన్నిటిని విడిచిపెట్టిన విషయమును చదువుతాము. అతడు తన సొంత ఆలోచన ప్రకారము నడిచాడు. దేవుని మాటకు విధేయత చూపలేదు. అతడు తన సొంత ఆలోచన ప్రకారము మరియు ప్రజల ఇష్టము చొప్పున చేశాడు. తన దృష్టికి తానే గొప్పవానిగా మరియు జ్ఞానిగా భావించుకునే వ్యక్తి ఇలాగే ప్రవర్తిస్తాడు. ఈ సమాజంలో దేవుని పిల్లలమైన మనము దేవునికి ఇష్టముగా జీవించకుండా రెండు కారణాలు అడ్డుపడతాయి. మొదటిది సొంత అభిప్రాయం. రెండవది ఇతరుల అభిప్రాయం. ఈ రెండు విషయాలలో ప్రస్తుత కాలమందు భక్తి కలిగి ఉన్న మనము జాగ్రత్త వహించాలి. ఈ రెండు సంగతుల చేత ప్రభావితం చేయబడి దైవమార్గము నుండి మనము తొలగి పోకూడదు. కాబట్టి సౌలు తన సొంత అభిప్రాయము చేత నడుచుకొని దేవుని అధికారమును, అభిషేకము పోగొట్టుకున్నాడు. మన స్వకీయ నిర్ణయాలను బట్టి లేదా అభిప్రాయాలను బట్టి దేవుని ఆజ్ఞలను మార్పు చేసే హక్కు మనకు లేదు. మనం మనుషులను సంతోష పరచుటకు ప్రవర్తించినట్లయితే దేవునికి అవిధేయత చూపించలేము. గలతి 1:10.

సౌలు తన దృష్టిలో తాను మొదటి నుండి అల్పుని గాను మరియు దీనునిగాను జీవించి ఉన్నట్లయితే దేవునికి లోబడి జీవించేవాడు. ఆయన కృపను కోల్పోయి ఉండేవాడు కాదు. తన మీద ఉన్న దేవుని అభిషేకమును తన జీవితాంతము వరకు కొనసాగించగలిగే వాడే. కానీ అతడు తన సింహాసనమును ప్రేమించటం మొదలు పెట్టాడు. రాజ్యాధికారమును, పదవిని కోరుకున్నాడు. గర్విష్ఠుడయ్యాడు.

తన తిరుగుబాటు మూలంగా సౌలు దేవుని కృపను మరియు రాజ్యాన్ని పోగొట్టుకున్నాడు. విధేయుడైన దావీదుకు దేవుడు రాజ్యాన్నిఅనుగ్రహించాడు. ఇదంతయు మనకు ఏ విధమైన అవగాహన కలిగిస్తున్నది? ఒక వ్యక్తి ఆత్మీయముగా జారి పోయిన తరువాత, దేవుని యందు విశ్వాసము కోల్పోయి, తన సొంత మార్గంలో కొనసాగుతున్నప్పుడు ఆ వ్యక్తి దేవునిచేత తృణీకరించబడతాడు. ఇదే పరిస్థితి ఒక జాతి కైనా, రాజు కైనా, ప్రభుత్వాధికారుల కైనా వర్తిస్తుంది. దేవుడు ఒక వ్యక్తిని తృణీకరించిన తర్వాత మనుషులు ఆవ్యక్తిని అంగీకరించినప్పటికీ ప్రయోజనం ఉండదు. ఎంతోకాలం ఆ ఫలితం నిలిచి ఉండదు. సర్వాధికారి అయిన దేవునికి ఎదురాడి నిలబడడం ఎవ్వరి తరం కాదు. ఈ విధమైన ప్రవర్తన వలన దేవుని ఉగ్రతకు గురి కావలసివస్తుంది. దేవుని ప్రణాళిక నుండి తొలగి పోవాల్సివస్తుంది.

పాతనిబంధన కాలము యొక్క రాజుల చరిత్ర నూతన నిబంధనలో జీవిస్తున్న మనకు ఎన్నో ఆధ్యాత్మిక పాఠాలు నేర్పిస్తుంది. ఆనాటి పరిపాలకుల మరియు ప్రజల జీవన విధానాలు మరియు వారి ఆధ్యాత్మిక స్థితిగతులు అవగాహన చేసుకోవడం ద్వారా ప్రస్తుతము మన యొక్క ఆధ్యాత్మిక జీవితము విజయవంతముగా కొనసాగించడానికి ప్రయోజనకరమైన పాఠాలు తెలుసుకోగలుగుతాం. దేవుని నియమ నిబంధనలకు లోబడి జీవించటమే మానవజాతికి ఆశీర్వాద కరమైన సంగతి. కేవలం కొంత కాలము మాత్రమే చూపించే విధేయత వలన సంపూర్ణతలోనికి మనము కొనసాగ లేము. పరిపూర్ణ విధేయత చూపించే దిశగా మనము కొనసాగాలి అంటే ఆనాటి ప్రజలు ఆత్మీయ జీవితంలో విఫలమై పోయిన పరిస్థితులను మనము గ్రహించి జాగ్రత్త వహించడం ఎంతైనా ఆశీర్వాద కరం, ఆవశ్యకం. ప్రస్తుత కాలంలో ఆధ్యాత్మిక అవగాహన లేకుండా గుడ్డిగా భక్తి చేయడం మంచిది కాదు. సమయోచితమైన దైవిక జ్ఞానం మరియు పాపమును ఎదిరించే శక్తి మనము పొందాలి. ఈ విధంగా జీవించడానికి పరిశుద్ధాత్మ దేవుడు సహాయం చేస్తాడు శక్తిని అనుగ్రహిస్తాడు.

ఆనాటి రాజుల చరిత్ర అంతటినీ పరిశీలించిన మీదట, సార్వభౌముడైన దేవుని అధికారమునకు లోబడుతూ, ఆయన నియమ నిబంధనలను గైకొనుచు, విగ్రహారాధనను శాశ్వతంగా విడిచిపెడుతూ, లోక సంబంధమైన మానవ పద్ధతులను అనుసరించుట మాని, దేవుని యందు భయభక్తులు కలిగి జీవించడం మన అవగాహనలో ఉండాలి. ఈ జీవన విధానంలో తప్పిపోయిన ఆనాటి యావత్ జాతి ప్రజలు, వారు దేవుని ప్రజలే అయినప్పటికీ, దేవుడు వారికి రాజులను అనుగ్రహించినప్పటికీ వారంతా పరాజయం పొందారు, ప్రజలు శ్రమల పాలయ్యారు, అపజయం, అశాంతి, దేవుని ఉగ్రతకు వారంతా గురయ్యారు, వారు దేవుని దీవెనలు కోల్పోయారు, దేవునికి సాక్షులుగా జీవించుటలో విఫలమయ్యారు.

దేవుని విమోచన ప్రణాళిక లో ఉన్న శ్రేష్టమైన దీవెనలను వారు సంపూర్తిగా అనుభవించలేక పోయారు, తమను ఎన్నుకొనిన దేవుని ఎడల, తమపై అధికమైన కృపను చూపిన దేవునికి సంతోషం కలిగించ లేకపోయారు. ఈ లోకంలో దైవ ఆశీర్వాదము పొందడానికి దేవుని ప్రణాళికను గుర్తించి, ఆయన కృపను పొందుకొని, శాసనాలను అనుసరించి, నిజమైన భయభక్తులతో జీవించడం అత్యంత ప్రాముఖ్యం.

రాజుల మరియు ప్రజల జీవన విధానాల చరిత్ర సంగతులు అన్నీ కూడా ఈ సత్యాన్ని ప్రస్తుత కాలమునందు ఉన్న మనకు వెల్లడి చేస్తున్నాయి. చరిత్ర నేర్పిస్తున్న ఆధ్యాత్మిక పాఠాలు నేర్చుకుని, ప్రస్తుత కాలమునందు దేవునికి ఇష్టముగా జీవిస్తూ, భావితరాల వారికి ఆధ్యాత్మిక మార్గదర్శకంగా మారాలనే సత్యం రాజుల చరిత్ర అంతటి వలన మనము అవగాహన లోనికి తెచ్చుకోగలము.నూతన నిబంధన సంఘముగా, దేవుని ప్రజలము గా జీవిస్తున్న మనకు **ఏసుక్రీస్తు అనే రాజు ఉన్నారు. ఈయన రాజ్య పరిపాలన అంతము లేనిది. ఆకలి దప్పులు లేని, అవినీతి లేని శాశ్వతమైన పరిపాలన ఆయన జరిగిస్తారు దాని కొరకు మనము ఎదురుచూస్తున్నాము**